TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 213 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, జులై 04, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



## నల్లదనం, అవినీతిపై.. మరింత కఠినంగా ఉంటాం

- కేంద్ర దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చాం
- అవినీతి పరులు చట్టం నుంచి తప్పించుకోలేరు
- మణిపూర్ అల్లర్ల బాధ్యులపై కఠిన చర్యలు
- రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో ప్రధాని మోడీ
- ప్రధాని ప్రసంగం మధ్యలో విపక్షాల నినాదాలు
- తీవ్రంగా మందలించిన ఛైర్మన్ ధన్‌కడ్
- నిరసనగా రాజ్యసభలో విపక్షాల వాకౌట్

దేశాన్ని పట్టి పీడిస్తున్న నల్లధనం, అవినీతి భూతాన్ని నాశనం చేసేందుకు మరింత కఠినంగా వ్యవహరిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యసభలో ప్రకటించారు. అందుకోసం తమ సర్కార్ కేంద్ర దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా వీటి నుంచి అవినీతిపరులు తప్పించుకోలేరని హెచ్చరించారు. తమపై మోదీ సర్కార్ ఈడీ, సీబీఐలను ప్రయోగిస్తోందని ప్రతిపక్షాలు కొంతకాలంగా తీవ్ర ఆరోపించడంపై ప్రధాని మోదీ తీవ్రంగా స్పందించారు. దర్యాప్తు సంస్థలు నిజాయితీగా పని చేస్తాయి. ఏ అవినీతిపరుడు చట్టం నుంచి తప్పించుకోలేడు. ఇది మోదీ గ్యారంటీ. అవినీతి, నల్లధనంపై నిలువరించేందుకు కఠినచర్యలు తీసుకునేందుకు మా ప్రభుత్వం దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని ఈ సందర్భంగా దేశ ప్రజలకు తెలియజేస్తున్నా. వాటి చర్యల్లో మా సర్కార్‌కు ఎలాంటి పాత్ర లేదు అని స్పష్టం చేశారు.

- న్యూఢిల్లీ, (పీపుల్స్ మోటివేషన్)



వివరాలు 7లో



## నదుల అనుసంధానంతోనే నీటి సమస్యకు చెక్

పోలవరం ప్రాజెక్టుతోనే నదుల అనుసంధానం సాకారం
పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా కృష్ణా డెల్టాకు నీరు విడుదల
వెల్లడించిన మంత్రి నిమ్మల రామానాయుడు

2



## అమరావతి విధ్వంసం...ఓ కేస్ స్టడీ

- జగన్ ఐదేళ్ల పాలనలో అమరావతి విధ్వంసం
- మళ్లీ అమరావతికి ప్రాణప్రతిష్ట చేసి తీరుతాం
- ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా నిర్మిస్తాం
- ప్రతి తెలుగు బిడ్డ అమరావతి గర్వంగా చెప్పకునేలా చేస్తా
- మళ్లీ పెట్టుబడిదారుల విశ్వాసం చూరగొంటాం
- దేశంలోని పవిత్ర జలాలు, మట్టి ఇక్కడ చేరుకున్నాయి
- అందుకే మహిమాన్విత ప్రాంతాన్ని ఏమీ చేయలేకపోయారు
- గోదావరి, కృష్ణా నదుల మధ్యలో ఉండేలా అమరావతికి శ్రీకారం
- త్వరలోనే నిర్మాణ పనులు చేపట్టి..అద్భుత నగరంగా తీర్చిదిద్దుతాం
- అమరావతి విధ్వంసంపై శ్వేతపత్రం విడుదల చేసిన సిఎం చంద్రబాబు

6





## టెట్, మెగా డీఎస్సీలపై ప్రభుత్వం కీలక నిర్ణయం

2

పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు అభ్యర్థులకు సమయం
అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి లోకేశ్



## రాష్ట్రంలో పాలన.. గాలికి వదిలేశారు



పగాప్రతీకారాలతో విపక్షాలపై కేసులు
మళ్లీ కెసిఆర్ వస్తేనే ప్రజలకు విముక్తి
దుబ్బాకలో స్థానిక ప్రతినిధుల సన్మానంలో హరీష్ రావు

2

## ఉప్పాడ తీరాన్ని పరిశీలించిన పవన్

నిపుణుల సలహా మేరకు చర్యలు

ఉప్పాడ తీరం కోతలపై అధ్యయనం

కారణాలను అధికారులతో చర్చించిన డిప్యూటి సిఎం

ఉప్పాడకు చేరుకున్న పవన్ కళ్యాణ్‌కు ఘనంగా స్వాగతం



కాకినాడ,జూలై3(పీపుల్స్ మోటివేషన్):

ఉప్పాడ తీరం భారీగా కోతకు గురవుతోంది. గత ఏడాదిన్నర కాలంగా ఏకంగా ఎకరం మేర భూభాగం సముద్రంలో కలిసిపోయింది. తీరం తీవ్రంగా ధ్వంసమైంది. ఈ కోతను ఆపేందుకు చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్ ఇప్పటికే చెప్పారు. చెన్నై నుంచి వచ్చే నిపుణుల బృందం ఉప్పాడ తీరాన్ని పరిశీలించి దాన్ని రక్షణకు అవసరమైన చర్యలు సూచిస్తుందని, తదనుగుణంగా తీర సంరక్షణ చేపడతామని హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మూడో రోజు కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్నారు. వాకతిప్ప ఫిషింగ్ హార్బర్, సూరప్ప తాగునీటి చెరువుతో పాటు ఉప్పాడలో కోతకు గురైన తీరప్రాంతాన్ని పవన్ బుధవారం పరిశీలించారు. తీర ప్రాంతం కోతకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో ఆయన చర్చించారు. అంతకు ముందు స్థానిక నేతలు..

(మిగతా 2వ పేజీలో..)

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఉప్పాడ తీరాన్ని పరిశీలించిన పవన్





(మొదటి పేజీ తరువాయి)

జనసేన కార్యకర్తలు డిప్యూటీ సీఎంకు ఘనస్వాగతం పలికారు. పలువురు ఆయన వాహనంపై పూలు చల్లి అభిమానం చాటారు. ఉప్పాడ తీరంలో ఏడాదిన్నర కాలంగా ఎకరం భూభాగం సముద్రపు కోతలో కలిసిపోయిందని. ఇలా ధ్వంసం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కేరళలో అధ్యయనం చేసిన తర్వాత కోనసీమలో కొబ్బరి ఉత్పత్తులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధుల సాయంతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సైన్సు అండ్ టెక్నాలజీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే నన్నయ్య యూనివర్సిటీలో ఉన్న రీసెర్చ్ స్కాలర్లను తీసుకెళ్లి ఉప్పాడ తీర సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేస్తామని చెప్పారు. కేంద్రం ఇస్తున్న జలజీవన్ మిషన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకుని అన్ని గ్రామాలకు రక్షిత తాగునీరందిస్తామని చెప్పారు. జనావాసాల్లో ఉన్న తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఉమ్మడి తూర్పు గోదా వరి జిల్లాలో ఏడాదికి వెయ్యి కోట్ల ఇసుక వ్యాపారం జరిగిందని ఐదేళ్లలో రూ.5 వేల కోట్ల రాబడి వచ్చినా జగన్ ప్రభుత్వం మాత్రం పంచాయతీల నిధులకు గండి కొట్టిందన్నారు. గనుల సీనరేజీ నిధులు సైతం ఇవ్వ కుండా దారి మళ్లించారని వీటన్నింటిపై అధికారులను నివేదిక కోరినట్టు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చెప్పారు. తమ ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వుకుని పంచాయతీలకు చిల్లిగవ్వ కూడా పన్ను చెల్లించలేదని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ పరిస్థితిని మార్చి ఉమ్మడి జిల్లాలో అన్ని పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి కలిగేలా చేస్తామన్నారు. కాకినాడకు అతి సమీపంలో ఉన్న కోరంగి మడ అడవులను గత వైసీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాల పేరుతో ధ్వంసం చేసిందని, వేల టన్నుల కంకరతో మడ భూములను చదునుచేసిందని, దీనివల్ల మడ అడవుల్లో ఉండే జీవరాశులు మనుగడ కోల్పోయే ప్రమాదం వాటిల్లిందన్నారు. తిరిగి మడ అడవుల అభివృద్ధికి చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు. కోరంగిలో ఎకో టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కాకినాడ సముద్ర తీరంలో ఉన్న హోప్ ఐలాండ్‌ను సంరక్షిస్తామని, అక్కడున్న జీవులను కాపాడేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. పవన్ కల్యాణ్ మూడవ రోజు పర్యటనలో ఆసక్తికరమైన పరిణామం జరిగింది. ఉప్పాడలో కోతకు గురవుతున్న సముద్ర తీరాన్ని పరిశీలించేందుకు వెళ్తున్న కాన్వాయ్ ఒకచోట అకస్మాత్తుగా ఆగింది. అనూహ్యంగా పవన్ కల్యాణ్ కూడా కిందకు దిగడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఆసక్తికరమైన ఈ ఘటనకు ఒక చిన్నోడు కారణమయ్యాడు. అటుగా పవన్ కల్యాణ్ కాన్వాయ్ వెళ్తుండగా.. తన ఇంటి ముందు నిలుచొని ఆ బాలుడు ఉత్సాహంతో జనసేన జెండాను ఊపుతూ కనిపించాడు. బుడ్డోడిని గమనించిన డిప్యూటీ సీఎం వెంటనే కాన్వాయ్‌ని ఆపించారు. కారు దిగి బాలుడిని ఆప్యాయంగా దగ్గరికి తీసుకొని కాసేపు ముచ్చటించారు. స్థానికులు ఈ దృశ్యాన్ని తమ సెల్‌ఫోన్‌లలో చిత్రీకరించారు. దీంతో స్థానికులు అందరూ ఆశ్చర్యపోయారు. పవన్ చాలా సింప్లిసిటీని ప్రదర్శించారని, చాలా ఆశ్చర్యంగా ఆనందంగా ఉందని చెబుతున్నారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఉప్పాడ వెళ్లే దారిలో ఈ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.

## నగరంలో హోటళ్లపై కొనసాగిన దాడులు

**హైదరాబాద్,జూలై 3(పీపుల్స్ మోటివేషన్):**

నగరంలో టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. గచ్చిబౌలి, నానక్‌రామ్ గూడలోని ప్రముఖ రెస్టారెంట్లపై బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. తబలారస రెస్టారెంట్‌లో కల్తీ ఆహార పదార్థాలతో వంటకాలు చేయాడాన్ని గుర్తించారు. ఫ్రిజ్‌లో కుళ్ళిన రొయ్యలు, గడువు ముగిసిన పన్నీర్, పుట్టగొడుగులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నాన్ వెజ్ వంటకాల్లో మోతాదుకు మించి కలర్స్ వేస్తున్నట్లు ధ్రువీకరించారు. కూన మటాటా చైనీస్ రెస్టారెంట్‌లో నాణ్యత లేని ఆహార పదార్థాలతో వంటలు తయారు చేస్తున్నట్లు సోదాల్లో బయటపడింది.

# రాష్ట్రంలో పాలన గాలికి వదిలేశారు

**పగాప్రతీకారాలతో విపక్షాలపై కేసులు**
**మళ్లీ కెసిఆర్ వస్తేనే ప్రజలకు విముక్తి**
**దుబ్బాకలో స్థానిక ప్రతినిధుల సన్మానంలో**
**హరీష్ రావు**

**మెదక్,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**





రాష్ట్రంలో పరిపాలనను గాలికి వదిలేశారు.. ప్రతీకారం, పగమీద దృష్టి పెట్టారని కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఏడు నెలల్లోనే పల్లెలు మురికి కూపాలుగా మారాయి. ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వలేదు. ఏడు నెలల నుంచి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేవు. నిధులు లేక గ్రామపంచాయతీలు ఆగమాగం అవుతున్నాయి. స్కూళ్లల్లో మిడ్ డే మీల్స్ కార్మికులకు జీతాలు లేవు. కరెంట్ బిల్లు కట్టలేదని ఓ స్కూల్‌కు కరెంట్ చేశారు. పాలనను గాలికి వదిలేశారు. ఎక్కడా చూసిన ఆత్మహత్యలు, హత్యలు, మానభంగాలు జరుగుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుబంధుకు దిక్కు లేదు.. ఖమ్మం జిల్లాలో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో మరో రైతు పురుగుల మందు తాగేందుకు యత్నించాడు. పరిపాలను గాలికి వదిలేసి కేవలం ప్రతిపక్షాల మీద కేసులు పెట్టడం పనిగా పెట్టుకున్నారు. శాంతి భద్రతలు ఆగమయ్యాయి. రైతుబంధుకు దిక్కు లేదు. జులై వచ్చినా ఒక్క రూపాయి ఇవ్వకుండా రైతుల ఉసురు పోసుకుంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జూన్ నెలలోనే రైతుబంధు ఇచ్చేవాళ్లం. రైతుబంధు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇప్పటికి చాలా చోట్ల వరి నాట్లు పడలేదు. కేవలం మూడు శాతం మాత్రమే వరి నాట్లు పడ్డాయని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ 200 పెన్షన్‌ను రూ. 2 వేలు చేసి ఇచ్చిండు. కాంగ్రెసోళ్లు పెన్షన్ల కింద రూ. నాలుగు వేలు ఇస్తమన్నరు. ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఇంటికి రెండు పెన్షన్లు అన్నారు అతీగతీ లేదు. మే, జూన్ నెల పెన్షన్లు బాకీ పడ్డారు. ఏప్రిల్ నెల పెన్షన్ జూన్ 25కు ఇచ్చారు. కల్యాణలక్ష్మి చెక్కులు ఏడు నెలల నుంచి రావట్లేదు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ బంద్ అయ్యాయి. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు రో÷-లడెక్కారు. ఎవర్నీ ఉద్ధరించారు మీరు. పరిపాలనను గాలికి వదిలేశారు.. కేవలం ప్రతీకారం, పగ మీద దృష్టి పెట్టారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ప్రజలు ఊరుకోరు.. ఎన్నికలు రాక తప్పదు.. మళ్లీ కేసీఆర్‌ను గెలిపించుకుంటారు. అందరూ ధైర్యంగా ఉండండి. తప్పకుండా అందరికీ భవిష్యత్ ఉంటది. కార్యకర్తలు అధైర్యపడొద్దు మనకు మంచి రోజులు వస్తాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా వస్తది. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# నదుల అనుసంధానంతోనే నీటి సమస్యకు చెక్

**పోలవరం ప్రాజెక్టుతోనే నదుల అనుసంధానం సాకారం**
**పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా కృష్ణా డెల్టాకు నీరు విడుదల**
**వెల్లడించిన మంత్రి నిమ్మల రామానాయుడు**





**ఏలూరు,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

దేశాన్ని కరవు రహితంగా మార్చాలంటే నదుల అనుసంధానమే మార్గమని ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది సీఎం చంద్రబాబేనని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుతోనే నదుల అనుసంధానం సాకారమన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు సాగు, తాగునీటిని మంత్రి విడుదల చేశారు. 4, 5, 6 పంపుల ద్వారా 1,050క్యూసెక్కుల నీటిని విడిచిపెట్టారు. అక్కడ యంత్రాలు, మోటార్లకు పూజలు నిర్వహించారు. అనంతరం పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శనను మంత్రి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే వృథా నీటిని అరికట్టవచ్చన్నారు. 'ముంపు మండలాలను తెలంగాణ నుంచి ఆంధ్రాకు బదిలీ చేయించడం చంద్రబాబు ముందుచూపునకు నిదర్శనం. పట్టిసీమ ద్వారా ఏటా 80 టీఎంసీల నీటి వినియోగం జరుగుతోంది. గతంలో పట్టిసీమను జగన్ ఒట్టిసీమ అన్నారు.. ఇప్పుడు అదే బంగారమైంది. కృష్ణా డెల్టాకు తాగు, సాగునీరు అందుతుందంటే అది పట్టిసీమ పుణ్యమే. తాగునీటి వ్యవస్థను జగన్ విధ్వంసం చేశారు. పట్టిసీమ నీటిని విడుదల చేయకపోతే లక్షలాది మంది దాహార్తిని ఎలా తీరుస్తారు?ఒక్క చుక్క నీటినీ వృథా చేయొద్దని సీఎం చెప్పారు. తాడిపూడి నుంచి 1.50లక్షల ఎకరాలకు సాగునీరందిస్తున్నాం. ఏలేరు రిజర్వాయర్‌లో నీరుంటే స్టీల్‌ఎ÷-లాంట్, విశాఖకు తాగునీరు అందుతుంది. ఏలేరులో నీటి నిల్వకు ప్రయత్నం చేస్తున్నాం. ఒకే రోజు నాలుగు పథకాల ద్వారా నీటిని విడుదల చేయడం చరిత్ర. అధికారులతో సమన్వయం చేసుకుని నీటి నిర్వహణ సమర్థంగా చేపడుతున్నాం. పోలవరం ఫలాలు పట్టిసీమ ద్వారా కొంతమేర కృష్ణా డెల్టాకు అందుతున్నాయి' అని రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, ఐటీడీఏ పీవో సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కల పెంపకంతో కాలుష్య నివారణ

**వనమహోత్సవంలో మంతులు కొండా సురేఖ,పొంగులేటి**

**ఖమ్మం,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

కాలుష్యం నివారణకు మొక్కలను పెంచటమే మార్గమని అటవీపర్యావరణ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి వన మహోత్సవ కార్యక్రమంలో కొండా సురేఖ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. కొండా సురేఖ మాట్లాడుతూ.. గతంలో పెద్ద పెద్ద వృక్షాలు ఉండేవి, చల్లని నీడను ఇచ్చే చెట్లు ఇప్పుడు కనిపించటం లేదన్నారు. భవిష్యత్తు ముందు తరాలకు మంచి జరగాలి అంటే ఇప్పుడు నుండే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వాడ ఊరు బాగుండాలని లక్ష్యంతో అందరు మొక్కలు నాటాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు. ఊర్లలో కోతుల బెడద చాలా ఉందని తెలిపారు. అడవుల నుండి కోతులు ఊర్లలోకి రాకుండా ఫారెస్ట్ అధికారులు చూసుకోవాలన్నారు. అడవిలో దొరికే ఫలాలను కొతులకు అందేలా చూడాలని తెలిపారు. సత్తుపల్లి అదర్శవంతగా ఉండాలన్నారు. కాలుష్యం నివారణ చెయ్యాలన్న మొక్కలను పెంచటమే ఒకే ఒక్క మార్గమని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కను నాటాటమే లక్ష్యంగా భావించి మొక్కలు నాటి లక్ష్యన్ని చెరుకోవాలని తెలిపారు. రాబోయే రోజుల్లో వృక్షాలను పెంచి,కాలుష్య నివారణ చెపడతాని కొరుకుంటున్నామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా అనేక స్వచ్ఛంద పనుల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు భాగం అవుతున్నారని తెలిపారు. ఒక్కొక్క వ్యక్తి ఐదు నుండి పది మొక్కలు పెంచితే వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు.

## ఎమ్మెల్యే పాడిపై కేసు దుర్మార్గం

**హరీస్ రావు విమర్శలు**

**హైదరాబాద్,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయడాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు హరీశ్‌రావు ట్వీట్ చేశారు. ప్రజల సమస్యలను జడ్పీ సమావేశం దృష్టికి తీసుకురావడమే కౌశిక్ రెడ్డి చేసిన తప్పా.. అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు బనాయించి మూయించడమేనా ప్రజా పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. కాంగ్రెస్ పాలనలో ప్రజాప్రతినిధులు సైతం ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని పరిస్థితి. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదు. ప్రతీకార చర్యలను, అక్రమ కేసులను చట్టపరంగా ఎదుర్కొంటాం. ప్రజల తరుపున పోరాటం కొనసాగిస్తాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశంలో కలెక్టర్ సహా అధికారుల విధులకు ఆటంకం కలిగించిన అభియోగాలపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. బీఎన్ఎస్ యాక్ట్ సెక్షన్ 221, 126(2) కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. జిల్లా పరిషత్ అధికారుల ఫిర్యాదుతో చర్యలు తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## టెట్, మెగా డీఎస్సీలపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి లోకేశ్**

**అమరావతి,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్‌లో టెట్, మెగా డీఎస్సీ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు అభ్యర్థులకు సమయమివ్వాలని నిర్ణయించింది. అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. త్వరలోనే టెట్, డీఎస్సీ పరీక్షల తేదీలను ప్రకటించనుంది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ఫైల్‌పై తొలి సంతకం చేసిన విషయం తెలిసిందే. ఈ మొత్తం ప్రక్రియ 6 నెలల్లో పూర్తిచేసేలా కార్యాచరణ రూపొందించాలని మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. కొత్తగా బీఈడీ, డీఎడ్ పూర్తి చేసుకున్న వారికీ మెగా డీఎస్సీలో అవకాశం కల్పించనున్నారు. టెట్, మెగా డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు మరింత సమయం కావాలని విద్యార్థి, యువజన సంఘాల నేతలు, పలువురు ఎమ్మెల్సీలు లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రిపరేషన్‌కు సమయం ఇస్తే బాగుంటుందని కోరడంతో వారి విజ్ఞప్తుల్ని పరిశీలించిన ఆయన.. విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. అభ్యర్థులకు టెట్‌కు 90 రోజులు, మెగా డీఎస్సీకి 90 రోజుల సమయం ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. త్వరలోనే టెట్, డీఎస్సీ నిర్వహణకు కొత్త తేదీలను ప్రభుత్వం ప్రకటించనుంది. మొత్తంగా ఈ ఏడాది డిసెంబర్‌లోగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేసి 2025 జనవరి నాటికి ఉద్యోగాలు ఇచ్చేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను మంత్రి లోకేశ్ ఆదేశించినట్లు సమాచారం.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । జులై । 04 । 2024


# దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్**




**డోన్, జులై 03 (పీపుల్స్ మోటివేషన్):-**

వామపక్ష విద్యార్థి సంఘాల జాతీయ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా విద్యాసంస్థల జయప్రదం చేయాలని డోన్ పట్టణంలోని కూడా విద్యార్థి,యువజన సంఘాల పి డి ఎస్ యు,ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్, ఆధ్వర్యంలో బందు నిర్వహిస్తున్నామని ఈ బంధు జయప్రదం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పవన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష్యులు ప్రతాప్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రంగస్వామి వారు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) జాతీయస్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైంది. తీవ్రమైన అవకతవకలు, వ్యత్యాశాలతో, భాధ్యతారాహిత్యంతో పరీక్షలు నిర్వహించారు. నీట్ పరీక్షా లీకేజ్ తెరవెనుక కుంభకోణం, నీట్ పిజి పరీక్షను 12గం౦ఎ మందు వాయిదా వేయడం, యూజిసి నెట్ పరీక్ష రద్దు చేయడం వంటివి విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. నీట్ స్కామ్ పై సమగ్ర దర్యాప్తు నిర్వహిచంచి దోషులను కఠినంగా శిక్షించాలని దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. ఈ బందుకు అందరూ సహకరించి విజయంతరం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మనోజ్, శశిధర్ రెడ్డి,ఊరుకుంది తదితరులు పాల్గొన్నారు...

డిమాండ్స్

1. ఎన్ఐఏ వ్యవస్థను రద్దు చేయాలి
2. కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి.
3. ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి.
4. పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసర్ నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి.
5. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలి.
6. ముంబై ఐఐటి నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘ నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు యూనివర్సిటీలో ప్రజాస్వామ్యాన్ని అణిచివేత చర్యలు ఆపాలి.
7. దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేతను ఆపాలి.
8. నీట్ పరీక్షా విధానాన్ని రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలి.

## మెరుగైన వైద్యం ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా వైద్య అధికారి వెంకటరమణ**



**నేక్కొండ, జులై 03 (పీపుల్స్ మోటివేషన్) :**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ బుధవారం గవిచర్ల, తోపనపల్లి, పెద్ద కొరుపోలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెక్కొండ, మరియు చెన్నారావుపేటలలో విస్తృతంగా పర్యటించి వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు అందించవలసిన సేవల గురించి తెలుపుతూ వర్షాకాలంలో సాధారణంగా అంటివ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, రక్త విరోచనాలు, నీళ్ల విరోచనాలు ,హెపటైటిస్ బి మొదలగు వ్యాధులు వ్యాపించక ముందే ఇంటింటి సర్వే చేసి ముందుగానే గుర్తించి వ్యాధులు నిర్ధారించి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. గర్భిణీ స్త్రీలకు అందించవలసిన సేవలను క్రమము తప్పకుండా అందించాలని తెలిపి ప్రతి గర్భిణీ స్త్రీని ప్రభుత్వ దవాఖాన ప్రసవించటట్లు ప్రోత్సహించాలని కోరారు.30 సంవత్సరాల పైబడిన వారందరికీ నిర్ధారణ పరీక్షలు చేసి వారికి హైపర్ టెన్షన్ మధుమేహము క్యాన్సర్ మరియు మెదడుకు సంబంధించిన ఎలాంటి రోగాలు ఉన్నా కూడా వైద్యాధికారితే పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు తమ విధులను సమయ భావన పాటించకుంటే వారి పైన తగు చర్యలు ఉంటాయని వారి పై అధికారుల సమక్షంలో చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్రహెన తన్వీర్, డాక్టర్ సుమన్, సూపర్వైజర్ యకస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఇండియన్ క్రిస్టియన్ డే వేడుకలు



**రెవ.ఆర్. పి.జయప్రకాశ్**

**జోగులాంబ/గద్వాల్, జులై 03 (పీపుల్స్ మోటివేషన్):-**

భారతీయ క్రైస్తవ దినోత్సవం ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర, జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజక వర్గం మానవపాడు మండలం చంద్రశేఖర్ నగర్ కొర్విపాడు ఎం బి కల్వరి చర్చి లో క్రైస్తవులు ప్రత్యేకమైన ప్రార్ధనలు చేశారు. పాటలు పాడుతూ.. వాయిద్యాలు వాయిస్తూ, చప్పట్లు కొడుతూ కీర్తనలు పాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజోలి పౌలసమాజం చైర్మన్ రెవ. ఆర్ పి జయప్రకాశ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీస్తు శకం 52వ సంవత్సరం లో యేసు క్రీస్తు శిష్యులు 12మంది లో ఒకరైన తోమా భారతదేశంలో కేరళ రాష్ట్రం లోని మలబార్ ప్రాంతానికి వచ్చి ప్రజలకు సువార్తను ప్రకటించి,సంఘములను స్థాపించారని ఆయన అన్నారు. ఆ తరువాత 72 సంవత్సరం లో తమిళనాడు రాష్ట్రం లోని చెన్నై సమీపం లోని మైలాపూర్ సెయింట్ థామస్ మౌంట్ దగ్గర యేసు క్రీస్తు సువార్తను ప్రకటిస్తూ హత సాక్షి అయ్యాడని తెలిపారు. నాటి నుండి నేటి వరకు తోమా ను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా జూలై 3న ఇండియన్ క్రిస్టియన్ డే గా భారత దేశం లోని క్రైస్తవులు ఎంతో ఘనంగా జరుపుకుంటారని రాజోలి ఎం బి ఫీల్డ్ అసోసియేషన్ చైర్మన్ రెవ.జయప్రకాశ్ వివారించారు. ఈ కార్యక్రమం లో స్థానిక పాస్టర్ రెవ. దానియేలు,సంఘపెద్దలు, స్త్రీలు, యువకులు అందరూ పాల్గొన్నారు.

## ఉద్యోగుల సాధారణ బదిలీలకు పచ్చజెండా

**హైదరాబాద్,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

ఉద్యోగుల సాధారణ బదిలీలకు తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు బదిలీలపై కొనసాగుతున్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థికశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జులై 5 నుంచి 20 వరకు బదిలీల షెడ్యూలు ప్రకటించింది. ఈ ఏడాది జూన్ 30 నాటికి ఒకే చోట నాలుగేళ్లుగా పనిచేస్తో?న్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయన్నట్టు వెల్లడించింది. రెండేళ్లు కూడా పూర్తి కాని ఉద్యోగులను బదిలీ చేయరాదని జీవోలో పేర్కొన్నారు. కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగులను బదిలీ చేయనున్న ప్రభుత్వం.. వితంతువులు, స్పౌజ్, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రాధాన్యమివ్వనున్నారు. వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగుల ఆప్షన్లను స్వీకరించి బదిలీలు చేయనున్నారు. జులై 5 నుంచి 8 వరకు ఉద్యోగ సంఘాలతో చర్చించి ఖాళీలు, కచ్చితంగా బదిలీ చేయాల్సిన ఉద్యోగుల వివరాలను వెల్లడిస్తారు. 9 నుంచి 12వ తేదీ వరకు ఉద్యోగుల నుంచి ఆప్షన్లు స్వీకరిస్తారు. జులై 13 నుంచి 18 వరకు ఉద్యోగుల బదిలీల దరఖాస్తుల పరిశీలించి.. 19, 20 తేదీల్లో ఉద్యోగుల బదిలీల ఉత్తర్వుల జారీ చేస్తారు. 21 నుంచి ఉద్యోగుల సాధారణ బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు పేర్కొన్నారు.

## అందరి సహకారంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యం

**మెట్టుపల్లి హెచ్.ఎమ్ రవీంద్రగుప్తలి**

**మెట్టుపల్లిలో "స్టూడెంట్ కిట్ల" పంపిణీ కార్యక్రమం**



**ప్యాపిలి, జులై 03 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు నూతన ప్రభుత్వం "స్టూడెంట్ కిట్" పేరుతో బ్యాగ్,బుక్స్,బూట్లు,బెల్ట్,దుస్తులు తదితర విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందిస్తుందని, విద్యార్థులు ఈ స్టూడెంట్ కిట్ ను చక్కగా ఉపయోగించుకుని, సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర గుప్త మెట్టుపల్లి విద్యార్థులకు సూచించారు. మెట్టుపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుంకన్న (మాజీ యం.పీ.టీ.సీ), తెలుగు శేఖర్, విష్ణు వర్ధన్ రెడ్డి, సాంబ శివుడు, మద్ది లేటి, రాధా కృష్ణ, తదితరుల సమక్షంలో పాఠశాల విద్యా ర్థలకు స్టూడెంట్ కిట్ ను పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యావంతులు, దాతలు మొదలైన వారు అందరూ సంపూర్ణ సహకారం అందించినపుడే పాఠశాలల అభివృద్ధి సాధ్యపదుతుందని ప్రధానోపాధ్యాయులు రవీంద్ర గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చిన్నప రెడ్డి, శివ, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.






## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసిన కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు విమానాశ్రయం అభివృద్ధికి సహకరించాలని కోరిన ఎం.పి**



**కర్నూలు, జులై 03 (పీపుల్స్ మోటివేషన్) :**

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసారు.. ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటున్న ఎం.పి మంగళవారం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించారు..ఈ సందర్భంగా కర్నూలు విమానాశ్రయం అభివృద్ధికి సహకరించాలని అలాగే విజయవాడ, తిరుపతి నగరాలకు కొత్త సర్వీసులు అందించాలని కోరినట్లు తెలిపిన ఎం.పి నాగరాజు..దీని పై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.

## కేంద్ర మంత్రి గడ్కరీని కలిసిన కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు టూ బళ్లారి కి హైవే నిర్మించాలంటూ గడ్కరీని కోరిన ఎం.పి నాగరాజు**

**కర్నూలు, జులై 03 (పీపుల్స్ మోటివేషన్):-**




కర్నూలు జిల్లా అభివృద్దే ధ్యేయంగా కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ముందుకెళు_న్నారు... పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటున్న నాగరాజు జిల్లా అభివృద్ధికి సహకరించాలంటూ పలువురు కేంద్ర మంత్రులను కలుస్తూ అభ్యర్థిస్తున్నారు... బుధవారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ జైరామ్ గడ్కరీని ఆయన కార్యాలయంలో కలిసిన ఎం.పి.. కర్నూలు టూ బళ్లారి కి హైవే రోడ్డు నిర్మించాలని, కర్నూలు టోల్ గేట్ నుండి పంచలింగాల గ్రామం వరకు సర్వీస్ రోడ్డు ను విస్తరణ చేయాలని, అలాగే వెంకటరమణ కాలనీ అండర్ పాస్ వద్ద ఉన్న సర్వీస్ రోడ్డును విస్తరణ చేపట్టాలని గడ్కరీ కి వినతిపత్రం సమర్పించారు.. దీని పై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారన్న నాగరాజు.. కర్నూలు టూ బళ్లారి హైవే రోడ్డు ఏర్పాటు తో పాటు రోడ్ల విస్తరణకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి : సీఐటీయు





**18 నెలలుగా జీతాలు అందని వైనం**

**కుటుంబాలు గడవక పిల్లలను చదివించుకోలేక ఇబ్బందులు పడుతున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది**

**దీనావస్థలో ఉద్యోగులు**

**ప్యాపిలి, జులై 03 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రకృతి వ్యవసాయ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు 18 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ప్రకృతి వ్యవసాయ విభాగం ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పి.నాగేశ్వరరెడ్డి, సి ఐ టి యు జిల్లా కార్యదర్శి టి.శివరాం డిమాండ్ చేశారు.బుధవారం శిగరమాన్ క్రాస్ రోడ్డు నందు ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ విభాగం ఎంప్లాయిస్ ఫెడరేషన్ డోన్, ప్యాపిలి మండలాల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో భాగంగా ఏపీ సీ ఎన్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రామాంజనేయ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.రమాదేవి, రామాంజులు, జిల్లా కోశాధికారి లత, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, గోవిందరాజులు, రామ మద్దయ్య, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కోయిలకొండ నాగరాజు,మధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విభాగం లో పనిచేస్తున్న ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అదేవిధంగా వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,18 నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని,ఫీల్డ్ లో పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగితే సిబ్బందికి ఎటువంటి బెనిఫిట్స్ లేవని కావున వారికి వెంటనే ప్రమాద భీమా, పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యాలు కల్పించాలని,అర్హత కలిగిన వారికి ప్రమోషన్స్ సౌకర్యం కల్పించడం వంటి తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం అనంతరం ప్యాపిలి మండల %ూ్రాజచీఖీ% నూతన కమిటీని ఎన్ను కోవడం జరిగింది. మండల గౌరవాధ్యక్షులుగా టి.శివరాం (సిఐటియు),అధ్యక్షులుగా వి.వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులుగా ఎం.రామకృష్ణ,కె.చెన్నప్ప, ప్రధాన కార్యదర్శిగాకె. నీలకంటేశ్వర్,సహాయ కార్యదర్శులుగా ఎన్.ప్రభాకర్ నాయుడు,ఎల్.సౌజన్య, కోశాధికారిగా ఏ.వెంకటప్ప నాయుడు లను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది.

# గెలపించారు.. డిప్యూటి సిఎంగా చేశారు










**చరిత్రలో ఇంత ఘన విజయం ఊహించలేదు**

**పిఠాపురం వారాహి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్**

**పిఠాపురం,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

పిఠాపురం ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించారని, తాను కోరుకోని డిప్యూటీ సీఎం పదవి వచ్చేలా చేశారని డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. నా విజయాన్ని మీకే అంకితం చేస్తున్నా. దేశ రాజకీయ చరిత్రలో ఇంత ఘన విజయం ఎవరూ సాధించలేరు. ఈ ఘన విజయానికి నాంది పడింది ఇక్కడి నుంచే అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను బంపర్ మెజారిటీతో గెలిపించిన పిఠాపురం నియోజకవర్గానికి పవన్ కల్యాణ్ తొలిసారి వెళ్లారు. బుధవారం సాయంత్రం అక్కడ జరిగిన 'వారాహి బహిరంగ సభ'లో ఆయన ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 2014లో జనసేన పార్టీకి గుర్తింపు ఇచ్చారని, 2019లో ఉనికిని ఇచ్చారని అన్నారు. డొక్కా సీతమ్మ స్ఫూర్తితో కష్టంతో ఉన్న సగటు మనిషి కోసం నిలబడాలని పవన్ అన్నారు. 5 కోట్ల మంది ప్రజలు కొద్దిమందికి భయపడతారా?. అసెంబ్లీలోకి ఎలా అడుగుపెడతావో అని అన్నారు. ఆ విషయాన్ని నేను సీరియస్‌గా తీసుకోలేదు.. మీరు తీసుకున్నారు. హోం, రెవెన్యూ, ఆర్థిక శాఖలు తీసుకోమని నన్ను అడిగారు. కష్టమైనా, క్లిష్టమైనా ప్రజల కోసమే పంచాయతీరాజ్ శాఖను తీసుకున్నా. ప్రజలు డబ్బు విషయంలో ప్రతీ రూపాయికీ లెక్క అడుగుతున్నా అని పవన్ కల్యాణ్ అన్నారు. కాగా ఎమ్మెల్యేగా మరోసారి పిఠాపురం ప్రజల ముందు ఎమ్మెల్యేగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఇక అధికారులతో పార్టీ నేతలు మర్యాదగా వ్యవహరించాలని పవన్‌కల్యాణ్ సూచించారు. అధికారులపై దౌర్జన్యం చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. 30 వేల మహిళలు అదృశ్యమైనా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, బాలిక అదృశ్యం కేసును 9 నెలలైనా ఛేదించలేకపోయారని అన్నారు. 9 రోజుల్లోనే ఆ అమ్మాయి ఆచూకీ కనుగొన్నామని పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. గత ప్రభుత్వంపై ప్రజలకు విపరీతమైన ఆగ్రహం ఉందని, ఆ కోపం, ఆవేదన, బాధను మెజార్టీల రూపంలో చూపించారని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యం అసలైన శక్తి ఏంటో ప్రజలు చూపించారని కొనియాడారు. కూటమి మెజార్టీలు చూసి సీనియర్ నేతలే ఆశ్చర్యపోయారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అనుభవంతోనే ఒక్క రోజులోనే పెన్షన్లు ఇచ్చేశామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పరిపాలనలో చంద్రబాబుకు అనుభవం, సమర్థత ఉన్నాయని మెచ్చుకున్నారు. పాడైన రోడ్లను బాగు చేస్తామని, ప్రజల కోసం రోజూ అనేక ÷ల్స్ చదువుతున్నానని పవన్ అన్నారు. నిధులను గత పాలకులు అడ్డగోలుగా దారి మళ్లించారని, రుషికొండ ప్యాలెస్ కోసం రూ.600 కోట్లు ఖర్చు పెట్టారని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చిన్న పత్రికల & మీడియా సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కు ప్రెస్ క్లబ్ సన్మానం

**విలేకర్లకు స్వార్థం లేకుండా కలుపుకుపోయే గుణం ఉండాలి**

**చిన్న పత్రిక, మీడియా జిల్లా అధ్యక్షులు సీనియర్లు పాత్రికేయులు**






**పెబ్బేరు, జులై 03 (పీపుల్స్ మోటివేషన్) :**

బుధవారం పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో ప్రెస్ క్లబ్లో సమావేశం జరిగింది. అయితే సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా చిన్న పత్రికల,మరియు మీడియా సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా,ప్రెస్ క్లబ్అధ్యక్షులు బాలవర్ధన్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్ కూడా సన్మానించారు. అనంతరం చిన్న పత్రికలు, మీడియా పలు విషయాలపై చర్చించారు. తోటి విలేకరులతో తన అనుభవాలను పంచుకున్నారు. విలేఖరి వృత్తిలో కొత్తగా కొనసాగుతున్న వారికి సలహాలు సందేహాలుచెప్పారు. ప్రెస్ క్లబ్ లో ఇంటి స్థలం,నిర్మాణ విషయంలో గాని లబ్దిదారుడు చర్చించకపోవడం మంచిదనికాదని, అదేవిధంగా ప్రెస్ క్లబ్ లో ఉన్న వారి డబల్ బెడ్ రూమ్, స్థలం,నిర్మాణ విషయంలో వారికి సహాయ సహకారాలుగా అందిస్తామని ప్రెస్ క్లబ్బుల్లో విలేకరులందరిని కలుపుకుపోవాలని, సంబంధిత అధికారులతో మాట్లాడి సహకరిస్తామని, కమిటీ నిర్ణయించింది ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు,రమేష్ గౌడు, బి రమేష్,పరశురాములు, అతిక్, శ్రీనివాసులువిజయ, స్వామి,బీసన్న,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో మాజీ ఎమ్మెల్యే సీపీ తిమ్మారెడ్డి వర్ధంతి



**ఆళ్లగడ్డ, జులై 03 (పీపుల్స్ మోటివేషన్):**

ఆళ్లగడ్డ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చింతకుంట పెద్ద తిమ్మారెడ్డి 21 వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా బుధవారం కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ సిపి శ్రీనివాస్ రెడ్డి(సి.పి. వాసు) యువసేన ఆధ్వర్యంలో స్వర్గీయ తిమ్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్రం అనంతరం ఆయన ఆళ్లగడ్డ లో రెండవ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# బీహార్‌లో.. కూలుతున్న వంతెనలు

**కూలిన మరో వంతెన**

**పాట్నా ,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

బీహార్‌లో వంతెనలు కూలిపోతున్న ఘటనలు కొనసాగుతున్నాయి. తాజాగా బుధవారం ఉదయం శివన్ జిల్లాలో గండకీ నదిపై ఒక వంతెనలో కొంత భాగం కూలిపోయింది. రాష్ట్రంలో గడచిన 15 రోజుల్లో కూలిన ఏడవ వంతెన ఇది. శివన్ జిల్లా దేవ్‌రియా బ్లాక్‌లో గల చిన్న వంతెన మహారాజ్‌గంజ్ జిల్లాలో పలు గ్రామాలను అనుసంధానిస్తుంది. ఈ ఘటనలో ఇంత వరకు ప్రాణ నష్టం గురించిన సమాచారం లేదు. కాగా, గడచిన 11 రోజుల్లో శివన్ జిల్లాలో ఈ విధంగా కూలిన వంతెన ఇది రెండవది. వంతెన కూలిపోవడానికి అసలు కారణంపై దర్యాప్తు జరుగుతోందని డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ ముఖేష్ కుమార్ తెలియజేశారు. బ్లాక్ నుంచి సీనియర్ అధికారులు ఇప్పటికే ఆ ప్రదేశానికి చేరుకున్నారని ఆయన తెలిపారు. 'ఈ సంఘటన తెల్లవారు జామున సుమారు 5 గంటలకు సంభవించింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ వంతెనను 1982-83లో నిర్మించారు. కొన్ని రోజులుగా మరమ్మతు పనులు సాగుతున్నాయి' అని కుమార్ వివరించారు. కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వంతెన కూలిపోవడానికి కారణమై ఉండవచ్చునని, గండకీ నదిలో పెరిగిన నీటి ప్రవాహం వల్ల వంతెన స్తంభాలు బలహీనపడి ఉండవచ్చునని గ్రామస్థులు అభిప్రాయం వెలిబుచ్చారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । జులై । 04 । 2024


## ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చర్చలు

**ఏర్పాట్లను పరిశీలించిన భట్టి**



**హైదరాబాద్,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

విభజన సమస్యలపై ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంల మధ్య భేటీ జరుగనుండడంతో ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 6న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ లో ప్రజాభవన్ లో భేటీ కానున్న నేపథ్యంలో సమావేశ ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పరిశీలించారు. సిఎస్ శాంతి కుమారి, ఇతర అధికారులతో కలసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే చర్చించాల్సిన అంశాలపై నివేదికను సిఎస్ సిద్దం చేశారు. భట్టితోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివిధ విభాగాల అధికారులు ప్రజా భవన్ ను సందర్శించారు. సజావుగా ఏర్పాట్లు చేయాలని ఆయా విభాగాల అధికారులకు ఆయన సూచనలు చేశారు. సమన్వయంతో సమావేశానికి తగు ఏర్పాట్లు చేయాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్య, రహదారులు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ప్రోటోకాల్ విభాగం డైరెక్టర్ వెంకట రావు ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం

**నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు**

**హైదరాబాద్,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన చోటు చేసుకుంది. బాలికపై ఓ యువకుడు తరచుగా అత్యాచారం చేసేవాడు. మరోసారి ఆ దారుణానికి పాల్పడుతుండగా.. గమనించిన స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. స్థానికంగా ఈ ఘటన కలకలం రేపింది. అంబర్‌పేట్‌లో స్థానికంగా ఉండే 14సంత్సవరాల బాలిక 8వ తరగతి చదువుతోంది. ఆమెపై నిందితుడు డేవిడ్ తరచుగా అత్యాచారానికి పాల్పడేవాడు. విషయం బయటకు చెప్తే చంపేస్తానంటూ చిన్నారిని బెదిరించేవాడు. తాజాగా మరోసారి లైంగిక దాడికి పాల్పడుతుండగా స్థానికంగా ఉండే కొంతమంది యువకులు గమనించారు. స్థానికులను చూసిన నిందితుడు వెంటనే పారిపోయేందుకు యత్నించాడు. వెంటపడి పట్టుకున్న యువకులు నిందితుడికి దేహశుద్ధి చేశారు. అనంతరం అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. డేవిడ్‌పై అత్యాచారం, ఫోక్సో కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కేబినెట్ కమిటీల సభ్యులుగా కిషన్ రెడ్డి, రామ్మోహన్

**న్యూఢిల్లీ,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

కేంద్ర క్యాబినెట్ కమిటీల సభ్యులుగా తెలుగు కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డికి అవకాశం దక్కింది. పార్లమెంటరీ, రాజకీయ వ్యవహారాల కమిటీల్లో సభ్యుడిగా రామ్మోహన్ నాయుడు నియామకం అయ్యారు. రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా కిషన్ రెడ్డికి చోటు దక్కింది. ఇక అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ ది క్యాబినెట్‌లో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా ఉన్నారు. కేంద్ర క్యాబినెట్‌లో వేర్వేరు కమిటీలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. క్యాబినెట్ కమిటీ ఆన్ అకామిడేషన్, క్యాబినెట్ కమిటీ ఆన్ ఎకనమిక్ ఫ్గ÷ర్స్, క్యాబినెట్ కమిటీ ఆన్ పార్లమెంటరీ ఫ్గ÷ర్స్, క్యాబినెట్ కమిటీ ఆన్ పొలిటికల్ ఫ్గ÷ర్స్, క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ, క్యాబినెట్ కమిటీ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ గ్రోత్, క్యాబినెట్ కమిటీ ఆన్ స్కిల్, ఎంఎ÷-లాయిమెంట్ అండ్ లైవ్లీహుడ్ కమిటీలను కేంద్రం ఏర్పాటు చేసింది. తెలుగు కేంద్ర మంత్రులకూ అవకాశం దక్కడంతో పలువురు ఎంపీలు, కేంద్ర మంత్రులు.. కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడికి శు భాకాంక్షలు తెలిపారు.

## ఝూర్కండ్ సీఎం చంపై సోరెన్ రాజీనామా..

**ఝూర్కండ్,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

ఝూర్కండ్ ముఖ్యమంత్రి పదవికి చంపై సోరెన్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. రాంచీలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు చంపై సోరెన్ తన రాజీనామాను సమర్పించారు. దీంతో ఝూర్కండ్ ముక్తి మోర్చా అధ్యక్షుడు హేమంత్ సోరెన్ తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడానికి మార్గం సుగమం అయ్యింది.బుధవారం తెల్లవారుజామున చంపై సోరెన్ ఇంట్లో కూటమి నాయకులు, ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జేఎంఎం శాసనసభాపక్షనేతగా హేమంత్ సోరెన్‌ను ఎన్నుకోవాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

# ఓటమితో దిష్టి తీసినట్లు అయ్యింది



**జిమ్మిక్కులతో ప్రజలను క్కదారి పట్టిస్తున్న కాంగ్రెస్**
**కాంగ్రెస్‌కు ఓటేసి పొరపాటు చేసామన్న బాధలో ప్రజలు**
**భారాసను తిరిగి గెలిపించాలన్న కోరుకుంటున్న తెలంగాణ**
**త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు వస్తాయి**
**పలు జిల్లాల నేతల సమావేశంలో కెసిఆర్**

**గజ్వేల్,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

భారాస విజయ ప్రస్థానంలో లోక్‌సభ ఎన్నికల్లో ఓటమితో దిష్టి తీసిన్లట్లైందని మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లా నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు ఓటేసి పొరపాటు చేశామనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. భారాసను తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తితో ఉన్నారని, ఆ విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తోందన్నారు. పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణ కూడగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తనను కలిసేందుకు ముందస్తు సమాచారంతో మాత్రమే రావాలని సూచించారు. వారానికి రెండు నియోజకవర్గాల పేర్లు చెబుతానని, చెప్పిన వాళ్లు మాత్రమే వస్తే వారితో మనస్ఫూర్తిగా మాట్లాడతానని తెలిపారు. రెండున్నర దశాబ్దాల బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో అద్భుతమైన విజయగాథలే తప్ప అపజయగాధలు లేవని.. తెలంగాణ సాధన కోసం బయలుదేరిన నాటి వ్యతిరేక పరిస్థితులనే తట్టుకుని నిలబడ్డ పార్టీకి నేటి పరిస్థితులు ఒక లెక్క కాదని, ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఎలాంటి ఆటంకాలనైనా అలవోకగా దాటుకుంటూ ప్రజాదరణను మరింతగా పొందుకుంటూ ముందడుగు వేస్తుందని స్పష్టం చేశారు. ఎర్రవల్లి నివాసంలో బుధవారం తనను కలిసేందుకు మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లాల నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులతో కేసీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ అస్థిత్వమే ప్రమాదంలో పడిన దిక్కుమొక్కు లేని చివరిదశ ఉద్యమకాలం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన, అటునుంచి పదేండ్ల ప్రగతి పాలన దాకా తాను ఎదుర్కున్న కష్టాలను కేసీఆర్ ఈ సందర్భంగా కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణను అష్ట దిగ్భందనం చేసిన సమైక్యవాద శక్తులు, వారి మీడియాతో సహా సమస్త రంగాలు.. వాళ్లు రాసిందే రాత గీసిందే గీతగా నడిచేదని గుర్తుచేశారు. అత్యంత శక్తివంతమైన ఆంధ్రా వ్యవస్థలను తట్టుకుంటూ, తెలంగాణ వ్యతిరేకతకు, సమైక్యవాదానికి సింబాలిక్‌గా ఉన్న నాటి పాలకుడు చంద్రబాబు నాయుడును ఎదిరించి నిలవడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. అలాంటి సమైక్యవాద కుటిల వ్యవస్థలనే బద్దలుకొట్టి తెలంగాణను సాధించి.. కలబడి నిలబడిన తెలంగాణ సమాజం, భవిష్యత్తులో ఎలాంటి ప్రతిబంధక పరిస్థితులనైనా అధిగమిస్తుందని భరోసా వ్యక్తం చేశారు. గెలుపు ఓటములకు అతీతంగా తెలంగాణ సమాజం మనకు ఎల్లవేళలా అండగా ఉందని, భవిష్యత్తులోనూ ఉంటుందని కార్యకర్తల జై తెలంగాణ నినాదాల నడుమ కేసీఆర్ ప్రకటించారు. శత్రువుల ప్రత్యర్థుల కుటిల యత్నాలను అధిగమిస్తూ అప్రతిహతంగా కొనసాగుతున్న బీఆర్ఎస్ విజయ ప్రస్థానంలో నిన్నటి ఓటమితో దిష్టి తీసినట్టయిందని, తిరిగి పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణను కూడగట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన అలవిగాని హామీలు అమలు చేయడం చేతగాక పలురకాల జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నైజం మరోసారి అర్థమైన ప్రజలు, ఓటేసి పొరపాటు చేశామని నాలుక కరుసుకుంటున్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో మున్నెన్నడూ లేనివిధంగా ప్రశాంతమైన పాలన ద్వారా పదేండ్లపాటు సంక్షేమం అభివృద్ధిని అందిస్తూ అన్ని తీర్లా అండగా నిలబడ్డ బీఆర్ఎస్ పార్టీని తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటున్నదని కేసీఆర్ తెలిపారు. కేసీఆర్ మీద ద్వేషంతో, అసంబద్ధ ప్రకటనలతో ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా నడస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు తిరుగబడే రోజులు త్వరలోనే రానున్నాయని స్పష్టం చేశారు. తన చేష్టలతో తానే ప్రజలచేత ఛీ కొట్టించుకోవడమే 50 ఏండ్ల కాంగ్రెస్ వైఖరి అనీ, ఈ నేపథ్యంలో ప్రజలు అనతికాలంలోనే కాంగ్రెస్ పాలనపై విరక్తి చెందారనే విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నదని సోదాహరణలతో కేసీఆర్ వివరించారు. 'మరికొద్ది రోజుల్లోనే టార్చ్‌లైట్ పట్టుకొని జనం దోలాడుకుంటా బీఆర్ఎస్ పార్టీకోసం వస్తారని' కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేస్తూ, అప్పడిదాక ఓపికతో ప్రజా సమస్యలపైన పోరాడుతూ వారికి అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, తక్కెళ్ల పల్లి రవీందర్ రావు, కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, జీవన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీతా రెడ్డి, నలమోతు భాస్కర్ రావు, రమావత్ రవీంద్ర కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నోముల భగత్, బూడిద భిక్షమయ్య గౌడ్, కంచర్ల కృష్ణారెడ్డి, తిప్పన విజయసింహా రెడ్డి, ఒంటెద్దు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# జార్ఖండ్‌లో మారిన సమీకరణాలు






**సీఎం చంపై సోరేన్ రాజీనామా**
**మళ్లీ సిఎంగా హేమంత్ సోరెన్**
**పార్టీ నేతలు ఏకగ్రీవ నిర్ణయం**

**రాంచి,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

జార్ఖండ్ సీఎం చంపై సోరేన్ రాజీనామా చేశారు. బుధవారం రాజీనామా లేఖను గవర్నర్ కు సమర్పించారు. జార్ఖండ్ ముక్తి మోర్చా ప్రెసిడెంట్ హేమంత్ సోరేన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు రావడంతో చంపై సోరేన్ రాజీనామా చేశారు. రాంచీలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు జార్ఖండ్ సీఎం చంపై సోరెన్ రాజీనామా సమర్పించారు. బుధవారంమధ్యాహ్నం రాంచీలోని మాజీ సీఎం హేమంత్ సోరేన్ నివాసంలో ఇండియా బ్లాక్ ఎమ్మెల్యేల అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జార్ఖండ్ సీఎం గా తిరిగి బాధ్యతలు చేపట్టేందుకు హేమంత్ సోరేన్ ను ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జార్ఖండ్ సీఎం పదవికి చంపై సోరేన్ రాజీనామా చేశారు. హేమంత్ సోరేన్ జార్ఖండ్ సీఎం గా మరోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ క్రమంలో జార్ఖండ్ రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. హేమంత్ సోరెన్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ఈడీ కేసులో ఆయన బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న చంపై సోరెన్ సీఎం పదవికి రాజీనామా చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో ఇవాళ జార్ఖండ్ ముక్తి మోర్చా వర్గాలు మాట్లాడుతూ చంపై సోరెన్ స్థానంలో హేమంత్ సోరెన్ మళ్లీ సీఎంగా బాధ్యతలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపాయి. సీఎం చంపై సోరెన్ నివాసంలో జరిగిన సమావేశంలో జేఎంఎం శాసనసభా పక్ష నేతగా హేమంత్ సోరెన్‌ను ఎన్నుకోవాలని కూటమి నేతలు, ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు పేర్కొన్నాయి. జేఎంఎం వర్కింగ్ ప్రెసిడెంట్ హేమంత్ సోరెన్ రాష్ట్రంలోని పార్టీ నేతృత్వంలోని కూటమికి చెందిన ఎమ్మెల్యేల మధ్య ఏకాభిప్రాయం మూడోసారి ముఖ్యమంత్రి బాధ్యతుల చేపట్టే అవకాశం కనిపిస్తున్నది. అధికార మార్పిడి ఊహాగానాల మధ్య రాంచీలో ఇండియా కూటమి ఎమ్మెల్యేల సమావేశం జరుగనున్నది. ఈ సమావేశాన్ని హేమంత్ సోరెన్ ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఇటీవల భూకుంభకోణాని కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ ఆయనను అరెస్టు చేసింది. దాదాపు ఐదు నెలల తర్వాత అంటే జూన్ 28న జైలు నుంచి విడుదలయ్యాడు. భేటీ నేపథ్యంలో సీఎం చంపై సోరెన్ ముఖ్య కార్యక్రమాలన్నింటిని రద్దు చేశారు. వాస్తవానికి బుధవారం రాష్ట్రంలో ఎంపిక చేసిన 1500 ఉపాధ్యాయులకు సీఎం చంపై సోరెన్ నియామకపత్రాలు పంపిణీ చేయాల్సి ఉంది. మంగళవారం సైతం సీఎం కార్యక్రమాలన్నీ రద్దయ్యాయి. హేమంత్ సోరెన్ అరెస్ట్ తర్వాత ఫిబ్రవరి 2న జార్ఖండ్ 15వ ముఖ్యమంత్రిగా చంపై సోరెణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇక నేడు జరుగబోయే సమావేశానికి హాజరుకావాలని పార్టీ సూచించిందని కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యే ఒకరు తెలిపారు. ఈ ఏడాది చివరలో జరుగనున్న ఎన్నికల వ్యూహంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు పేరు చెప్పేందుకు ఇష్టపడని ఓ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశానికి జార్ఖండ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ గులాం అహ్మద్ మీర్, రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్ ఠాకూర్ సైతం హాజరవుతున్నారు. రాష్ట్రంలో రాజకీయ అభివృద్ధే ఈ సమావేశం ఎజెండా అని జేఎంఎం అధికార ప్రతినిధి మనోజ్ పాండే తెలిపారు. భేటీలో ముఖ్యమంత్రితో పాటు హేమంత్ సోరెన్ సోదరుడు, మంత్రి బసంత్ సోరెన్ పాల్గొననున్నారు. జేఎంఎం ఎమ్మెల్యే సర్ఫరాజ్ అహ్మద్ రాజీనామా చేయడంతో గాండే సీటు ఖాళీ అయ్యింది. అక్కడ జరిగిన ఉప ఎన్నికల్లో హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# అమరావతి విధ్వసం...ఓ కేస్ స్టడీ







**జగన్ ఐదేళ్ల పాలనలో అమరావతి విధ్వంసం**
**మళ్లీ అమరావతికి ప్రాణప్రతిష్ఠ చేసి తీరుతాం**
**ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా నిర్మిస్తాం**
**ప్రతి తెలుగు బిడ్డ అమరావతి గర్వంగా చెప్పకునేలా చేస్తా**
**మళ్లీ పెట్టుబడిదారుల విశ్వాసం చూరగొంటాం**
**దేశంలోని పవిత్ర జలాలు, మట్టి ఇక్కడ చేరుకున్నాయి**
**అందుకే మహిమాన్విత ప్రాంతాన్ని ఏమీ చేయలేకపోయారు**
**గోదావరి, కృష్ణా నదుల మధ్యలో ఉండేలా అమరావతికి శ్రీకారం**
**త్వరలోనే నిర్మాణ పనులు చేపట్టి..అద్భుత నగరంగా తీర్చిదిద్దుతాం**
**అమరావతి విధ్వంసంపై శ్వేతపత్రం విడుదల చేసిన సిఎం చంద్రబాబు**

**అమరావతి,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

ప్రపంచంలోనే అతిపెద్ద భూ సేకరణ ప్రాజెక్టు అమరావతి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రపంచం మెచ్చేలా రాజధాని నిర్మించాలని సంకల్పించి, అతిపెద్ద భూసేకరణ చేశామని, కానీ గత ఐదేళ్ల కాలంలో జగన్ దానిని విధ్వంసం చేశారని అన్నారు. ఇప్పుడు ఎన్ని కష్టాలు ఎదురైనా పునర్నిర్మాణం చేసి తీరుతామని ప్రకటించారు. ఇది ఏ ఒక్కరి రాజధాని కాదు.. యావత్ రాష్ట్ర ప్రజలదని తెలిపారు. ప్రతి తెలుగు బిడ్డ అమరావతి నాది అని గర్వంగా గుర్తించాలి.. చెప్పుకోవాలన్నారు. కొత్తగా ప్రణాళికలు ఏమీ లేవని, పాత వాటినే కొనసాగిస్తూ నిర్మాణం చేస్తామని తెలిపారు. రాజధాని అమరావతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం శ్వేతపత్రం విడుదల చేశారు. ఉద్యోగ, ఉపాధి కోసం తాను అమరావతిని నిర్మించాలని చూస్తే జగన్ విధ్వంసం సృష్టించారని పూర్తి వివరాలు ప్రకటించారు. జగన్ ప్రభుత్వం చేసిన అరాచక పనుల కారణంగా వరల్డ్ క్లాస్ క్యాపిటల్‌గా మారాల్సిన అమరావతి ఇప్పుడు దెబ్బతిన్నదన్నారు. అమరావతిలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. ఇప్పుడు ప్రజలు, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచుకుంటామన్నారు. అమరావతి అనేది ఆ కాలంలో ప్రముఖ నగరం. రాష్ట్ర విభజన జరుగు తుందని, అమరావతి రాజధాని అవుతుందని ఎవరూ ఊహించలేదు. రాజధానికి అమరావతి పేరు పెట్టాలని రామోజీగ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు సూచించారు. అమరావతి పేరును క్యాబినెట్‌లో వందశాతం అంగీకరించారు. ప్రతి గ్రామం నుంచి మట్టి నీరు తెచ్చి అమరావతిలో ఉంచాం. యమునా నది నీరు, పార్లమెంట్ మట్టిని ప్రధాని మోదీ తెచ్చారు. దేశంలోని ప్రముఖ దేవాలయాల పవిత్ర జలం, మట్టి తెచ్చాం. ఆ పవిత్ర జలం, మట్టి మహిమ అమరావతిలో ఉంది. అందుకే అమరావతిని ఎవరూ కదిలించలేకపోయారు. రాష్ట్రంలో ఎటుచూసినా సమదూరంలో ఉన్న ప్రాంతం ఇది. రాష్ట్ర భవిష్యత్తును ఆకాక్షించే ఎవరైనా అమరావతిని ఒప్పుకోవాలి. విజయవాడ, గుంటూరు మధ్యే రాజధాని ఉండాలని శివరామకృష్ణ కమిటీ కూడా చెప్పింది. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన అనుభవం నాకు ఉంది. తొమ్మిదేళ్లలో సైబరాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాం. కృష్ణానది నుంచి నీళ్లు తెచ్చి సైబరాబాద్‌కు ఇచ్చాం. 29 వేల మంది రైతులు 34,400 ఎకరాలు రాజధాని కోసం ఇచ్చారు. రైతులు ఇచ్చిన భూమికి ఏటా పరిహారం ఇచ్చాం. పదేళ్ల వరకు పరిహారం ఇస్తామని రైతులకు చెప్పాం. రైతు కూలీలకు కూడా పరిహారం ఇచ్చాం. రైతులు ఇచ్చింది, ప్రభుత్వ భూమి కలిపి 53,745 ఎకరాలు సమకూరింది. రాజధాని రాష్ట్రానికి నడి మధ్యనే ఉండాలని ఆనాడు ప్రతిపక్షనేతగా జగన్ చెప్పారు. కానీ, అధికారంలోకి వచ్చాక జగన్ ఏం చేశారో ప్రజలే చూశారు. దేశంలో ఏ నగరానికి లేని సౌలభ్యత అమరావతికి ఉంది. ఇన్ని కిలోమీటర్ల రివర్ ఫ్రంట్ ఎక్కడా లేదు. ఒక వైపు గోదావరి, మరో వైపు కృష్ణా రెండు నదుల అనుసంధానంతో ఎప్పుడూ ఫ్రెష్ వాటర్ అందుబాటులో ఉంటుందని అన్నారు. విభజన సమయంలో మనకు లోటు బడ్జెట్‌ఉంది. ప్రాజెక్టు ఏదైనా విన్ విన్ పరిస్థితిలోనే ముందుకు తీసుకెళ్లా. అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక మంది ముందుకొచ్చారు. సింగపూర్.. మనకు మాస్టర్‌ప్లాన్ ఇచ్చింది. తొమ్మిది విభాగాల్లో అమరావతి హబ్‌గా మారాలని ఆకాంక్షించాం. ఫైనాన్షియల్, నాలెడ్జ్, టూరిజం, ఎలక్ట్రానిక్, హెల్త్ సిటీ ప్రతిపాదించాం. పచ్చదనానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాం. దేశంలోని ఏ నగరానికీ అమరావతిలా సౌలభ్యం లేదు. జగన్ వచ్చాక అమరావతిలో జరుగుతున్న పనులను ఆపేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజావేదిక కూల్చేశారు. ఏ కట్టడం కట్టాలన్నా పదిసార్లు ఆలోచిస్తాం. అమరాతి రైతులను అనేక రకాలుగా అవమానించారు. రాజధాని కోసం భూమి ఇచ్చిన రైతులు రోడ్డున పడ్డారు. శ్రీకాకుళం యాత్రకు వెళ్తే మధ్యలోనే అడ్డుకున్నారు. అమరావతి రైతుల త్యాగం చరిత్ర గుర్తు పెట్టుకుంటుందని అన్నారు. అమరావతి విధ్వంసం చేసి తెలుగు జాతికి ద్రోహం చేశారు. రాజధానిని మార్చిన వ్యక్తి గతంలో ఎవరూ లేరు. క్యాపిటల్ మార్పు జరిగితే ఏం జరుగుతుందో దేశానికిది కేస్ స్టడీ. ఇంతగా విధ్వంసం చేసిన వ్యక్తి రాజకీయాలకు అర్హుడేనా? కేసులు ఎదుర్కొంటున్న అమరావతి రైతులకు న్యాయం చేస్తాం. ఏం జరిగినా వెనక్కి చూడను.. ముందుకే వెళ్తా. న్యాయపరమైన చిక్కులు తొలగించి పనులు శరవేగంగా పూర్తి చేస్తాం. ఒకసారి నమ్మకం కోల్పోతే పెట్టుబడిదారులు మళ్లీ రారు. ఇప్పుడు పెట్టుబడి దారులను రప్పించాలంటే చాలా కష్టపడాలి. మళ్లీ ఇబ్బందులు రావని భరోసా ఏమిటని అడుగుతున్నారు? మన రాష్ట్రంలో అవకాశాలు లేవా.. ప్రజలకు తెలివితేటలు లేవా? మన రాష్ట్రం రైస్ బౌల్ అని దేశ వ్యాప్తంగా పేరుంది. మనకు మంచి భూములు ఉన్నాయి.. పండించే రైతులు ఉన్నారు. అమరావతికి బ్రాండ్ ఇమేజ్ ఎలా తేవాలనే ఆలోచిస్తున్నాం. ఈ శిథిలాల నుంచే బంగారు భవిష్యత్తుకు నాంది పలుకుతాం. ఇక్కడ సంపద సృష్టి, ఉపాధి కల్పన, పేదరిక నిర్మూలన జరగాలి. అమరావతిలో పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. అంచెలంచెలుగా పూర్తి చేస్తాం అని చంద్రబాబు వివరించారు. చేపట్టిన ఏ ప్రాజెక్టు అయినా విన్-విన్ పద్ధతిలోనే ముందుకు సాగామని అమరావతిని కూడా అలాగే ప్రారంభించామన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి భూములు ఇచ్చిన వారు కూడా సంతోషంగా ఉండాలన్నదే తన ఉద్దేశమన్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మించిన సమయంలో అలాగే చేశామని అమరావతిలోనూ అదే విధంగా ల్యాండ్ పూలింగ్ నిర్వహించామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ల్యాండ్ పూలింగ్ అమరావతిదే అన్నారు. వరల్డ్ బ్యాంక్ దీనిని ఓ కేస్ స్టడీగా చూపించిందన్నారు. ల్యాండ్ పూలింగ్‌లో భాగంగా రాజధానికి భూమి ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం కలిగేలా వ్యవహరించామన్నారు. రాజధాని రాష్ట్రం మధ్యలో ఉండాలని జగన్ ఆనాడు చెప్పారని... ఇక్కడ ఇల్లు కూడా కట్టుకున్నారని... కానీ ఆ తర్వాత ఆయన ఏం చేశారో అందరూ చూశారని విమర్శించారు. రాజధాని నిర్మాణానికి బ్యాంకులు ముందుకు వచ్చి... మన రాజధాని ప్రాజెక్టుకు మద్దతు ఇచ్చారన్నారు. రాజధాని నిర్మాణం కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్ ఇచ్చిందన్నారు. సింగపూర్‌తో ఎంవోయూ కూడా కుదుర్చుకున్నట్లు చప్పారు. సీడ్ క్యాపిటల్ ఏరియాతో పూర్తి వివరాలతో మాస్టర్ ప్లాన్ ఇచ్చినట్లు తెలిపారు. మొత్తం 9 నగరాలను అమరావతిలో ఏర్పాటు చేశామన్నారు. సెంటిమెంట్ , పవిత్రమైన లక్ష్యంతో రాజధానిగా అమరావతి నిర్మాణం ప్రారంభిం చామన్నారు. భవిష్యత్ ను కాంక్షించే ఎవరూ రాజధానిగా అమరావతిని వ్యతిరేకించరని స్పష్టం చేశారు. కరుడుగట్టిన ఉగ్రవాది సైతం అమరావతికి ఒకే చెప్పి తీరాల్సిందేనని వ్యాఖ్యానించారు. రాజధానికి శంకుస్థాపన చేసిన సమయంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి నీరు, మట్టిని, దేశంలోని ప్రతి పుణ్యక్షేత్రం నుంచి నీరు, మట్టిని తీసుకువచ్చామన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక రాజధానిపై చర్చ జరగాలనే ఈ అంశంపై శ్వేతపత్రం విడుదల చేశామని చంద్రబాబు అన్నారు. వైసీపీ నేతలు మట్టిని తవ్వారు కానీ అమరావతి మట్టిని మాత్రం తాకలేకపోయరని తెలిపారు.జగన్ ప్రభుత్వంలో జరిగిన విధ్వంసంపై చంద్రబాబు వీడియో ప్రదర్శించారు. 2019లో ఎక్కడ పనులు ఆగిపోయాయో.. 2024లో అక్కడ పరిస్థితి ఎలా ఉందో చూపించారు. జరిగిన విధ్వంసం చూపించేటప్పుడు .. వాటి గురించి చెప్పేటప్పుడు చంద్రబాబు భావోద్వేగానికి గురయ్యారు.

# సమగ్ర నివేదిక ఇవ్వండి

**మిషన్ భగీరథ కార్మికుల వేతనాల పై భట్టి ఆదేశం**
**సచివాలయంలో అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష**

**హైదరాబాద్,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

మిషన్ భగీరథ పథకం కింద 42 వేల కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలోని 1150 ఆవాసాలకు 50 శాతం నీళ్ళు సరఫరా చేస్తున్నామని ప్రస్తుతం చెబుతున్నారు.. ఇదే పథకం కింద రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు తాగునీటి సరఫరా జరుగుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ ఆయన మాట్లాడుతూ.. నీటి ఎద్దడి లేదని సర్పంచుల సంతకాలతో గతంలో అసెంబ్లీలో ప్రకటించారు. కేంద్రానికి నివేదిక పంపారని, అంటే ఆనాటి ప్రకటన బోగస్ అని భావించాలా అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ప్రశ్నించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో 23,824 ఆవాసాలు ఉండగా 1156 ఆవాసాల్లో 50 శాతం మాత్రమే నీళ్లు ఇవ్వగలుగుతున్నాం అంటున్నారు, ఆలేరు, భువనగిరి, నల్గొండ నియోజకవర్గాల్లోని కొన్ని ప్రాంతాలకు తాగునీరు అందడం లేదు నిధులు కావాలని మీ శాఖ నుంచే ఫైల్ రావడం ఏంటని డిప్యూటీ సీఎం మిషన్ భగీరథ అధికారులను ప్రశ్నించారు. మిషన్ భగీరథ పథకం కింద తాగునీటి సరఫరా పై ప్రస్తుతం జరుగుతున్న సర్వే, అది ఎప్పుడు పూర్తవుతుంది తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే పూర్తికాగానే రాష్ట్రంలోని అందరు ఎమ్మెల్యేలకు ఆ నివేదికలు అందజేసి%ొా% తాగునీరు అందుతుందన్న విషయాన్ని వారి ద్వారా నిర్ధారణ చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. 42 వేల కోట్లు ఖర్చు చేసిన ఇంకా తాగునీటి ఎద్దడి ఉందని కొత్తగూడెం, ఆలేరు అంటే నియోజకవర్గాల్లో అదనపు నిధులు కోరుతున్నారు.. ఇదేంటని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని మున్సిపాలిటీలకు హైదరాబాద్ మెట్రో నుంచి తాగునీటిని సరఫరా చేస్తుండగా ఆయా మున్సిపాలిటీలు మిషన్ భగీరథ కింద మంచి రెడ్డి సరఫరా చేస్తున్నట్టు రికార్డుల్లో ఎందుకు చూపిస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. తాగునీటి సరఫరా కి ప్రధాన సోర్స్ ను వందల కిలోమీటర్ల నుంచి కాకుండా ప్రతి సమీపంలో నుంచి తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి తీసుకోవడం మూలంగా తరచూ పైప్ లైన్ లు పగిలిపోవడం వంటివి ఉత్పన్నమై తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. మిషన్ భగీరథ పథకం కింద పనిచేస్తున్న సిబ్బంది జీవితాలు నెలల తరబడి ఎందుకు పెండింగ్లో ఉంటున్నాయి అని ప్రశ్నించారు. ఒక్కో ప్రాంతంలో ఒకరకంగా కార్మికుల వేతనాలు ఉంటున్నాయి, 8000 నుంచి 13 వేల వరకు అందుతున్నట్టు నాకు సమాచారం ఉంది. ప్రభుత్వం అందిస్తున్న వేతనాల నిధుల్లో ఎక్కువ మొత్తం ఏజెన్సీలు కట్ చేసుకుని మిషన్ భగీరథ కార్మికులకు తక్కువ జీతాలు ఇస్తున్నారు దీనిపై సమీక్ష చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న వేతనాలు కార్మికులకు ప్రయోజనం చేకూర్చాల తప్ప మధ్య భక్తులకు కాదని అన్నారు. రాష్ట్రంలో మొత్తం ఉన్న ఏజెన్సీలు ఎన్ని, ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు, ఏజెన్సీలు కార్మికులకు ఇస్తున్న వేతనాల వివరాల తో సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకంగా వేతనాలు ఉండేలా ఫిక్స్ చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం కోసం చేసిన వేల కోట్ల అప్పు చెల్లిస్తున్న పథకం ప్రయోజనం పూర్తిస్థాయిలో నెరవేరడం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమాలు అన్నారు.

# వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి భారీ షాక్

**సీబీఐ, ఈడీ కేసులపై ఇక రోజువారీ విచారణ**
**తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు**
**కేసు మూడు వారాలకు వాయిదా**

**హైదరాబాద్,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి భారీ షాక్ తగిలింది. ఆయనపై నమోదైన సీబీఐ, ఈడీ కేసుల విచారణలను రోజువారీగా చెపట్టాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. జగన్‌పై నమోదైన సీబీఐ, ఈడీ కేసులను రోజువారీ విచారణ చేపట్టి తేల్చేసేలా హైదరాబాద్ సీబీఐ కోర్టుకు ఆదేశాలివ్వాలంటూ హరిరామజోగయ్య తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు పిల్ దాఖలు చేశారు.. సీబీఐ, ఈడీ కేసులు లేని నేతను ఎన్నుకోవాలని ప్రజలు అనుకుంటున్నారని.. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసుల్లో నిందితుడైన జగన్ వరుస పిటిషన్లు వేసి విచారణలో జాప్యం చేస్తున్నారన్నారు. ఈ పిటిషన్ ను ఎన్నికలకు ముందే దాఖలు చేశారు. విచారణ జరిపిన హైకోర్టు.. జగన్ కేసులను రోజువారీ విచారణ చేపట్టాలని ఆదేశించింది. ఈ క్రమంలో మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జగన్ కేసులపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. సీబీఐ కోర్టులో ఉన్న జగన్ కేసులను రోజువారీ విచారణ చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. దీనిపై వాదనలు వినిపించిన ప్రభుత్వ న్యాయవాది కోర్టులో దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. తదుపరి విచారణను హైకోర్టు 3 వారాలకు వాయిదా వేసింది. ఇదిలావుంటే జగన్ కేసుల విచారణ వేగంగా సాగడం లేదని ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాలని మాజీ ఎంపీ, ప్రస్తుత ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఎందుకు ఆలస్యమవుతోందని సుప్రీంకోర్టు సీబీఐని ప్రశ్నించింది. నిందితులు వరుసగా వివిధ రకాల పిటిషన్లు వేయడం వల్లనే ఆలస్యం అవుతుందని సీబీఐ తెలిపింది. లోయర్ కోర్టులో వాయిదాలతో తమకు సంబంధం లేదని సీబీఐ తరపు న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఇంతకాలం నుంచి ఒక్క డిశ్చార్జ్ పిటిషన్ అన్నా పరిష్కరించారా అని సుప్రీంకోర్టు ధర్మాసనం అప్పట్లో ప్రశ్నించింది. జగన్ క్విడ్ ప్రోకోకు పాల్పడ్డారని పేర్కొంటూ హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ, ఈడీలు మొత్తం 20 చార్జిషీట్‌లు దాఖలు చేశాయి. ఈ కేసులపై సీబీఐ కోర్టులో గత 12 ఏళ్లుగా విచారణ కొనసాగుతూనే ఉంది. ఆయా చార్జిషీట్ల నుంచి తమను తప్పించాలని కోరుతూ జగన్, విజయసాయిరెడ్డి సహా ఇతర నిందితులు దాఖలు చేసిన 130 డిశ్చార్జి పిటిషన్‌లపై తీర్పు వెల్లడి కాలేదు. తీర్పు చెప్పాల్సిన రోజున జడ్జి బదిలీ అయ్యారు. ఈ కారణంగా మళ్లీ మొదటి నుంచి కేసులను తాజా సీబీఐ కోర్టు జడ్జి వింటున్నారు. తీర్పు వెలువరించాల్సిన సమయంలో బదిలీ కావడంతో ఆయన కేసులను తిరిగి ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. కొత్త జడ్జి మళ్లీ ఈ కేసులను మొదటి నుంచి వినాల్సిన అవసరం ఏర్పడింది. కేవలం డిశ్చారి పిటిషన్‌లకే దశాబ్దకాలం పడితే.. ప్రధాన కేసులు ఎప్పుడు విచారణకు వస్తాయి? ఎప్పుడు శిక్షలు పడతాయి? అన్న అనుమానాలు పిటిషనర్లు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు రోజువారీ విచారణ చేపట్టాలని హైకోర్టు ఆదేశించడంతో డిశ్చార్జి పిటిషన్లపై విచారణ వేగంగా సాగే అవకాశం ఉంది. ఆ తర్వాత చార్జిషీట్లపై ట్రయల్ ప్రారంభమవుతుందని న్యాయవర్గాలు చెబుతున్నాయి.

# ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ వెనకడుగు

**రెండు లక్షల రుణమాఫీపై తప్పటడుగులు**
**బిజెపి ఎంపి రఘునందన్ విమర్శలు**



**హైదరాబాద్,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'కాంగ్రెస్ నేతలు కమిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన కాంగ్రెస్ హామీల అమలు ఏమైంది? డిసెంబర్ 9న రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు మ్యానిఫెస్టో మీద కూడా గౌరవం లేదు. తొలుత రుణమాఫీ అన్నారు. తొమ్మిది నెలలు కావొస్తున్నా రుణమాఫీ ఊసే లేదు. అభయహస్తం మ్యానిఫెస్టోలో వరి ధాన్యానికి రూ.2683 రూపాయల మద్దతు ధర ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది? డిసెంబర్ 9న రుణమాఫీ ఎందుకు చేయలేదు? ఇందిరమ్మ రైతు భరోసా ఎక్కడ? వడ్డీ లేని రుణం ఇస్తామన్నారు.. ఏమైంది? అంటూ ప్రశ్నలు కురిపించారు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని భువనగిరిలో లక్ష్మీ నరసింహస్వామి, మెదక్‌లో ఏడుపాయల దుర్గమ్మ మీద సీఎం రేవంత్ రెడ్డి ఒట్లు వేశారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా కాంగ్రెస్ పాలకులు టైం పాస్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అడుగులు తడబడుతున్నాయి. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యేనాటికి మరో 15 మంది ఎమ్మెల్యేలను కాపాడుకోలేని పరిస్థితి భారాసలో నెలకొంది. మరో 15 నెలల్లో భారాస పార్టీ ఉంటుందా? అనే అనుమానం వస్తోంది. ఐదు రోజులు దిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి రాజకీయాలు తప్ప అభివృద్ధి కోసం ఆలోచించ లేదు' అని రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు. విబజన సమస్యలపై ఇద్దరు సిఎంలు చర్చించాలనుకోవడం మంచిదేనని అన్నారు. గత పదేళ్లలో కెసిఆర్ ఇలాంటి చొరవ తీసుకోలేదన్నారు. జగన్‌తో అలయ్ భలయ్ చేసుకున్నా ఎందుకు సమస్యలు ప్రస్తావించలేదన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

గురువారం । జులై । 04 । 2024



# నల్లధనం,అవినీతిపై మరింత కఠినంగా ఉంటాం

**కేంద్ర దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చాం**

**అవినీతి పరులు చట్టం నుంచి తప్పించుకోలేరు**

**మణిపూర్ అల్లర్ల బాధ్యులపై కఠిన చర్యలు**

**రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో ప్రధాని మోడీ**

**ప్రధాని ప్రసంగం మధ్యలో విపక్షాల నినాదాలు**

**తీవ్రంగా మందలించిన ఛైర్మన్ ధన్‌కడ్**

**నిరసనగా రాజ్యసభలో విపక్షాల వాకౌట్**

**న్యూఢిల్లీ,జూలై3(పీపుల్స్ మోటివేషన్) :**

దేశాన్ని పట్టి పీడిస్తున్న నల్లధనం, అవినీతి భూతాన్ని నాశనం చేసేందుకు మరింత కఠినంగా వ్యవహరిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యసభలో ప్రకటించారు. అందుకోసం తమ సర్కార్ కేంద్ర దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా వీటి నుంచి అవినీతిపరులు తప్పించుకోలేరని హెచ్చరించారు. తమపై మోదీ సర్కార్ ఈడీ, సీబీఐలను ప్రయోగిస్తోందని ప్రతిపక్షాలు కొంతకాలంగా తీవ్ర ఆరోపించడంపై ప్రధాని మోదీ తీవ్రంగా స్పందించారు. దర్యాప్తు సంస్థలు నిజాయితీగా పని చేస్తాయి. ఏ అవినీతిపరుడు చట్టం నుంచి తప్పించుకోలేడు. ఇది మోదీ గ్యారంటీ. అవినీతి, నల్లధనంపై నిలువరించేందుకు కఠినచర్యలు తీసుకునేందుకు మా ప్రభుత్వం దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని ఈ సందర్భంగా దేశ ప్రజలకు తెలియజేస్తున్నా. వాటి చర్యల్లో మా సర్కార్‌కు ఎలాంటి పాత్ర లేదు అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దిల్లీ మద్యం కుంభకోణాన్ని ప్రస్తావించిన మోదీ.. ఆమ్ ఆద్మీ పార్టీతో సహా కాంగ్రెస్‌పై మండిపడ్డారు. 'ఆప్ అవినీతికి పాల్పడింది. మద్యం కుంభకోణానికి తెర తీసింది. పలు కుంభకోణాలతో పాటు మరెన్నో దుశ్చర్యలకు పాల్పడింది. ఆప్ చర్యలపై కాంగ్రెస్ కూడా ఫిర్యాదు చేసింది. కానీ, ఇప్పుడు ఆప్‌పై చర్యలు తీసుకుంటే మోదీపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి అని ప్రతిపక్షాల తీరును దుయ్యబట్టారు.నాడు ఆప్ కుంభకోణాలకు సంబంధించిన సాక్ష్యాలను కాంగ్రెస్ మీడియా ముందు పెట్టిందని గుర్తు చేశారు. 'ప్రస్తుతం ఆ రెండు పార్టీలు ఒక్కటయ్యాయి. ఆప్‌పై గతంలో హస్తం పార్టీ చెప్పినవి సత్యాలా లేక అసత్యాలా?దీనిపై కాంగ్రెస్ వివరణ ఇవ్వాలి అని ప్రధాని డిమాండ్ చేశారు. అవినీతి నిర్మూలనే ఎన్డీఏ లక్ష్యమని.. ఎన్నికల్లో గెలుపోట ములు తమకు ముఖ్యం కాదని పేర్కొన్నారు. గత ఏడాది మేలో మణిపూర్ లో చెలరేగిన హింసాకాండ దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. మణిపూర్ అల్లర్లపై ప్రధాని వివరణ ఇవ్వాలని మంగళవారం లోక్ సభలో ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. బీజేపీ మణిపూర్ లో హింసను ప్రోత్సహిస్తున్నాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. దీనిపై మోదీ బుధవారం రాజ్యసభలో మాట్లాడారు. మణిపూర్ లో శాంతి నెలకొల్పడానికి మా వంతు ప్రయత్నం చేస్తున్నామని ప్రధాని మోదీ అన్నారు. 11వేలకు పైగా ఎఫ్ ఐఆర్ హింసకు కారణమైన వారిపై నమోదు చేశామని, అందులో 500 మందిని అరెస్ట్ కూడా చేశామని ఆయన తెలిపారు. మణిపూర్ సమస్యను రాజకీయం చేయడం మానేయండని ప్రధాని విపక్షాలపై మండిపడ్డారు. చాలా ప్రాంతాల్లో ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని మోదీ అన్నారు. హింసాత్మక సంఘటనలు తగ్గుముఖం పడుతున్నాయని వివరించారు. 2023 మేలో ఇంఫాల్ వ్యాలీకి చెందిన మెయిటీస్, కొండజాతి అయిన కుకీ వర్గాల మధ్య వర్గపోరు నడిచింది. దాదాపు ఇప్పటికీ వరకు ఆ అల్లర్లలో 200 మందికి పైగా చనిపోయారు. తాజాగా జూన్ లో కూడా మళ్లీ అక్కడ తెగలు ఘర్షణలకు దిగారు. అబాద్దాలు చెప్పే వారికి నిజాన్ని వినే శక్తి లేదన్నారు ప్రధాని మోదీ. తమ ప్రభుత్వం పదేండ్ల పాలన పూర్తి చేసుకుందని, ఇంకా ఇరవై ఏండ్లు మిగిలే ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాజ్యాంగాన్ని తాము గౌరవిస్తామని, రాజ్యాంగం వల్లే తాను ప్రధాన మంత్రిని అయ్యానని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వానికి రాజ్యాంగమే రక్ష అని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని మోదీ చెప్పారు. తమపై విపక్షాలు ఎంత విష ప్రచారం చేసినా ప్రజలు నమ్మ లేదని, తమకే పట్టం కట్టారని అన్నారు. ప్రజాతీర్పును కొందరు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. ఎంత చెప్పినా విపక్షం వినకపోవడం బాధాకరమని పీఎం అన్నారు. అరవై ఏండ్ల తర్వాత వరుసగా ఒక పార్టీ మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకోబోతున్నదని చెప్పారు. ఇదిలావుంటే రాజ్యసభలో విపక్షాల తీరుపై ఛైర్మన్ జగదీప్ ధన్కడ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ మాట్లాడుతుండగా రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు నీట్, మణిపూర్ అంశాలపై చర్చకు పట్టుబట్టారు. ప్రధాని అబద్దాలు చెబుతున్నారని నినాదాలు చేయడంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. అనంతరం ప్రధాని ప్రసంగాన్ని విపక్ష ఎంపీలు బహి ష్కరిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. దీంతో విపక్షాల తీరును చైర్మన్ ధన్కడ్ తప్పు పట్టారు. ఇది అత్యంత బాధకారమైన అమర్యాదకరమైన రోజన్నారు. ప్రతిపక్షాలతో చర్చలు జరిపి.. విజ్ఞప్తి చేసినా వినలేదన్నారు. వాళ్లు సభను కాదు.. మర్యాదను వదిలేశారంటూ వ్యాఖ్యలు చేశారు.విపక్షాలు రాజ్యాంగాన్ని అవమానించాయన్నారు. తనకు కాదు, వాళ్లు దేశ ప్రజలకు వెన్ను చూపారని... రాజ్యాంగానికి ఇంతకంటే ఘోర అవమానం ఉండదన్నారు. విపక్షం ఆత్మవిమర్శ చేసుకుంటుందని భావిస్తున్నానని ధన్కడ్ అన్నారు. ఈ క్రమంలో రాజ్యసభ నుండి బుధవారం ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ప్రస్తుత సమస్యలపై చర్చ జరపాలన్న ప్రతిపక్షాల నినాదాలను పట్టించుకోకుండా రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై ప్రధాని మాట్లాడారు. కాంగ్రెస్ మాజీ చీఫ్, రాజ్యసభ ఎంపి సోనియాగాంధీపై ప్రధాని విమర్శలు గుప్పించారు. ఈ వ్యక్తులు ఆటోపైలెట్, రిమోట్ పైలెట్‌లతో ప్రభుత్వాన్ని నడపడానికి అలవాటు పడ్డారు. వారికి పనిమీద నమ్మకం లేదు. వేచి చూడటమే వారికి తెలుసు అంటూ గత మన్‌మోహన్ సింగ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేశాయి. చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ వారిస్తున్నప్పటికీ.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సహా పలువురు ప్రతిపక్ష ఎంపిలు వాకౌట్ చేశాయి. ప్రతిపపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేకు అవకాశం ఇవ్వాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. విపక్షనేతను మాట్లాడేందుకు అనుమతించడం అంటూ నినాదాలు చేశారు. మాట్లాడేందుకు అనుమతించాలని ఖర్గే కూడా పదేపదే అభ్యర్థించారు. తాము తమ అభిప్రాయాలను తెలిపేందుకు అవకాశమివ్వాలని కోరారు. అసత్యాలు చెప్పడం ఆపండి. సిగ్గు పడండి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో చైర్మన్ సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## తెలంగాణ పిసిపి చీఫ్ ఎంపిక వాయిదా

**ఏకాభిప్రాయం కుదరకపోవడంతో నిర్ణయం**

**మంత్రివర్గ విస్తరణ కూడా వాయిదా**

**న్యూఢిల్లీ,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడి నియామకంతో పాటు మతం÷–రి వర్గ విస్తరణ కూడా తాత్కాలికంగా వాయిదా పడింది. కాంగ్రెస్ నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోడంతో పిసిసి చీఫ్ ఎంపిక పక్రియను ఏఐసీసీ వాయిదా వేసినట్టు తెలుస్తోంది. ఈ విషయమై వారం రోజుల్లో మరోసారి చర్చించాలని పార్టీ పెద్దలు నిర్ణయించారు. కాంగ్రెస్ అగ్రనేతల పరస్పర అంగీకారం అనంతరం పీసీసీ అధ్యక్షుడిని నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం. పీసీసీ పదవి కోసం ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ మధుయాస్కీ గౌడ్, ఎంపీలు బలరాంనాయక్, సురేశ్ షెట్కర్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్‌లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్కలు సైతం అధ్యక్ష పదవిని అడుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పీసీసీ అధ్యక్షుడి నియామకం తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.ఇప్పటికే సిఎం రేవంత్ ఢిల్లీ చేరుకుని ఈ విషయంలో చర్చించారు. అయితే ఏకాభిప్రాయం తరవాతనే చర్చించాలన్న ఆలోచనతో వాయిదా వేసినట్లు సమాచారం.

## కాంగ్రెస్‌లో అధికారికంగా చేరిన కెకె





**కండువా కప్పి ఆహ్వానించిన ఖర్గే**

**న్యూఢిల్లీ,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు అధికారికంగా కాంగ్రెస్‌లో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి ఇదివరకే గుడ్‌బై చెప్పిన రాజ్యసభ ఎంపీ కే కేశవరావు బుధవారం హస్తం పార్టీలో చేరారు. ఢిల్లీలోని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి కేశవరావుని ఆహ్వానించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపదాస్ మున్షీ, , పార్టీ సీనియర్ కేసీ వేణుగోపాల్, మధు యాష్కీ గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ ఫోన్ చేశారని, పార్టీలోకి రావాలని కోరారని కే.కేశవ రావు తెలిపారు. ప్రియాంక గాంధీ కోరడంతో పార్టీలోకి వచ్చేందుకు సరేనని చెప్పినట్టు కేకే పేర్కొన్నారు. కాగా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ చేరాలని ఈ ఏడాది మార్చి నెలలోనే నిర్ణయించుకున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ కూడా అయ్యారు. ఆ తర్వాత మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి పార్టీని వీడుతున్నట్టు కేకే చెప్పారు.. ఈ సందర్భంగా కేసీఆర్ తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు అప్పట్లో వార్తలు కూడా వచ్చాయి. 'మీ కుటుంబానికి పార్టీ ఏం తక్కువ చేసింది' అని కేసీఆర్ అడిగినట్టు కథనాలు వెలువడ్డాయి. కేసీఆర్‌తో భేటీ అనంతరం బీఆర్ఎస్‌ను వీడుతున్నట్టు కే కేశవ రావు ప్రకటించిన విషయం తెలిసిందే. చనిపోయే వరకూ కాంగ్రెస్ లోనే ఉంటాను. కాంగ్రెస్ తనకు సొంత ఇల్లులాంటిదని, తీర్థయాత్రలకు వెళ్లిన వారు ఎప్పటికైనా ఇంటికే చేరుతారు. నేను కూడా నా సొంత ఇల్లు కాంగ్రెస్‌లో చేరుతున్నాను. 53 ఏళ్లు కాంగ్రెస్‌లో పని చేశాను. బీఆర్ఎస్‌లో నేను పని చేసింది కేవలం పదేళ్లే' అని అప్పట్లో కేకే అన్నారు. కాగా కేకే కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందే ఆయన కుమార్తె విజయలక్ష్మి కూడా హస్తం పార్టీలో చేరారు. ఆయన కేకే కొడుకు మాత్రం బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని చెప్పారు.

## కొత్త క్రిమినల్ చట్టాలపై కర్ణాటక అభ్యంతరం

**కర్ణాటక,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు కొత్త క్రిమినల్ చట్టాలపై కర్ణాటక ప్రభుత్వం మండిపడింది. దీనికి వ్యతిరేకంగా గురువారం కర్ణాటక కేబినెట్ సమావేశం కానుంది. కొత్త చట్టాలకు వ్యతిరేకంగా అసెంబ్లీలో బిల్లును ఆమోదించాలని యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాల్లో తీవ్రమైన లోపాలున్నాయని కర్ణాటక న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ తెలిపారు. సవరణలపై చర్చించేందుకు జులై 4న కేబినెట్ సమావేశం అవుతున్నట్లు తెలిపారు. తమ 23 సిఫార్సులను పట్టించుకోలేదని రాష్ట్రం చెబుతోంది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై కేసు

**కేసు నమోదుపై మండిపడ్డ కెటిఆర్**

**ఆసిఫాబాద్,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. కుమ్రంభీం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు,ఎమ్మెల్యే కోవ లక్ష్మి మధ్య ప్రోటో కాల్ వివాదం వ్యక్తిగత ఘర్షణలకు దారి తీసింది. దీంతో ఇరు పార్టీల కార్యకర్తలు ధర్నాకు దిగారు. రాస్తారోకోలు చేపట్టారు. అయితే కోవలక్ష్మి అసభ్య పదజాలంతో దూషించారని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు విశ్వనాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సెక్షన్ 296(ః),352(2)ఃఔఃూ ప్రకారం కేసు నమోదు చేశారు ఎస్సై ప్రవీణ్ కుమార్.మరో వైపు జులై2న జడ్పీ సమావేశంలో కలెక్టర్ సహా అధికారుల విధులకు ఆటంకం కల్గించినందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదయిన సంగతి తెలిసిందే. కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాక ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కేసులు నమోదయ్యాయి. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి పైన పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అక్రమంగా కేసులు నమోదు చేస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి పైన ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో అక్రమ కేసు నమోదు చేయడం సరికాదన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు సరైన గౌరవం, ప్రోటోకాల్ ఇవ్వకుండా అడ్డగోలుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరికి నిరసన తెలిపినందుకు.. పోలీసులు ఎమ్మెల్యే పైనే ఏకపక్షంగా కేసు నమోదు చేయడం అక్రమం అన్నారు. నిరసన కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ నాయకులపై ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని కేటీఆర్ తెలిపారు.

## ఎపిలో ఇక కొత్త ఇసుక పాలసీ

**- ఉచితంగా ప్రజలకు అందించేలా చర్యలు - మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**

**అమరావతి,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఈ నెల 8 నుంచి కొత్త ఇసుక పాలసీ అమల్లోకి రానుంది. తిరిగి ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తీసుకొస్తుంది ఏపీ ప్రభుత్వం. ఎన్నికల హామీ మేరకు ప్రజలకు ఫ్రీగా ఇసుక అందించనున్నట్లు తెలుస్తోంది. అందుకోసం.. కలెక్టర్ల అధ్యక్షతన లోడింగ్, రవాణ ఛార్జీల నిర్ణయం తీసుకోనున్నారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి కొల్లు రవీంద్రకు సీఎం చంద్రబాబు ఆదేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత ఇసుక విధానం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు. ఉచిత ఇసుక విధానం అమలుకు విధి విధానాలు రూపొందించుకుంటున్నామని తెలిపారు. వచ్చే మూడు నెలల్లో ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఇసుక దోపిడీ జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులైన పేదల కడుపు కొట్టిందని.. నిర్మాణాలు నిరంతరాయంగా జరగాలనేది సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ఉచిత ఇసుక విధానం అమలు అవుతూందని.. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో సుమారు కొన్ని నెలల పాటు ఇసుక అందకుండా చేసిందన్నారు. గత ప్రభుత్వ ఇసుక విధానం వల్ల కొన్ని కోట్ల మంది నష్టపోయారు.. రోడ్డున పడ్డారని తెలిపారు. రాష్ట్రంలో ఇసుక కొరత అనేదే లేకుండా చూస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఇసుకను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచుతామన్నారు. ఇసుకను బ్లాక్ మార్కెట్ చేయాలని ఎవరైనా భావిస్తే.. తీవ్ర చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వం అనధికారికంగా కొన్ని స్టాక్ పాయింట్లు పెట్టింది.. వాటిని కంట్రోల్‌లోకి తీసుకోవాలని ఆదేశించామన్నారు. ఇసుకను ఆదాయంగా మలుచుకున్న గత ప్రభుత్వ విధానానికి తాము వ్యతిరేకమని తెలిపారు. ఇసుక మాఫియాలో ఎవరు నిందితులుగా ఉన్నారో.. వారందరి పేర్లు వెలికి తీస్తాం.. అన్ని చర్యలు తీసుకుంటామని కొల్లు రవీంద్ర తెలిపారు.

## మానేరువాగుపై కూలిన బ్రిడ్జి

**ఒక్కసారిగా కిందపడ్డ వంతెన పిల్లర్ల గడ్డర్లు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా,జూలై3(పీపుల్స్ మోటివేషన్):**

మానేరువాగుపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కూలిపోయింది. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామాల మధ్య మానేరువాగుపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి ఒక్కసారిగా కూలిపోయింది. రాత్రి భారీగా వీచిన ఈదురుగాలుల ధాటికి గర్మిళ్లపల్లి వైపు ఉన్న వంతెన పిల్లర్లు 17,18 లపై 5 గడ్డర్లు ఒక్కసారిగా కిందపడిపోయాయి. భారీశబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. 9 ఏళ్లుగా నత్తనడకన పనులు సాగుతున్న వంతెన కూలడంతో.. ఎంత నాణ్యతాలోపంతో పనులు చేస్తున్నారో మరోసారి రుజువైంది. భారీ ఈదురుగాలుల వల్లే గడ్డర్లు కూలిపోయినట్లు పెద్దపల్లి జిల్లా ఆర్ అండ్ బీ ఇన్చార్జి అధికారి, ఈఈ నర్సింహాచారి వెల్లడించారు. ఘటనా ప్రాంతానికి అధికారులు చేరుకున్నారని..గడ్డర్లు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకుంటున్నామని తెలిపారు. మానేరువాగుపై 2016లో రూ.47 కోట్ల అంచనా వ్యయంతో.. అప్పటి ప్రభుత్వం వంతెన నిర్మాణ పనులు చేపట్టింది. ఈ ఏడాది ఏప్రిల్ నెల 22న తొలిసారి.. అర్ధరాత్రివేళ వీచిన భారీ గాలులు 1,2 నంబర్ల పిల్లర్లలో మూడు గడ్డర్లు కిందపడిపోయాయి. అంతకుముందు మానేరు వాగుకు వరదలు పోటెత్తడంతో ప్రవాహం తాకిడికి సామాగ్రి దెబ్బతింది. కాంట్రాక్టర్లు కూడా మారుతూ వస్తుండటంతో వంతెన నిర్మాణ పనులు ఆలస్యమయ్యాయి. పైగా 2 సంవత్సరాలుగా వాగులో ప్రవాహం ఉద్ధృతంగా ఉండటంతో సపోర్టుగా ఉన్న చెక్కలు దెబ్బతిన్నాయి. తాజాగా మరో 5 గడ్డర్లు కూడా పడిపోవడంతో బ్రిడ్జి కూలిపోయింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## మోక్షజ్ఞ ఎంట్రీ కోసం వెయిటింగ్

నందమూరి కుటుంబం నుంచి మరో వారసుడి తెర ప్రవేశం ఖాయమైనట్టే. అగ్ర కథానాయకుడు బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఈ ఏడాదే కెమెరా ముందుకొస్తున్నారు. ఇటీవల జరిగిన ఓ సినిమా వేడుకలో ఆ సంకేతాలిచ్చారు బాలకృష్ణ. ప్రస్తుతం మోక్షజ్ఞ అందుకు సంబంధించిన సన్నాహాల్లోనే ఉన్నట్టు తెలుస్తోంది. తాజాగా ఆయన ఓ ఫొటోషూట్‌లో పాల్గొనగా, అందులోని కొన్ని లుక్స్ బయటికొచ్చాయి. అప్పటినుంచి సామాజిక మాధ్యమాల్లో మోక్షజ్ఞ తెర ప్రవేశంపై ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. పలువురు యువ దర్శకులు ఆయన కోసం కథలు సిద్ధం చేసినట్టు సమాచారం. అందులో 'హను-మాన్' ఫేమ్ ప్రశాంత్ వర్మ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. మరి బాలకృష్ణ ఎవరి కథకు పచ్చజెండా ఊపుతారు? మోక్షజ్ఞ ఎవరి దర్శకత్వంలో తెరకు పరిచయం అవుతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.




## వెంకీతో తెర పంచుకుంటున్న ఐశ్వర్య





టాలీవుడ్ సీనియర్ నటుడు విక్టరీ వెంకటేశ్ స్టార్ దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో ఓ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 చిత్రాలు మంచి విజయాలను అందుకున్నాయి. దీంతో వీరిద్దరి కాంబినేషన్‌లో మరో చిత్రం రాబోతుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో వస్తున్న ఈ చిత్రం కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానుంది. ఈ సినిమా నేడు పూజ కార్యక్రమాలు జరుపుకుంటుండగా.. మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ ప్రాజెక్ట్‌లో కథానాయికలుగా మీనాక్షి చౌదరితో పాటు ఐశ్వర్య రాజేష్ నటించబోతున్నట్లు చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా మీనాక్షి చౌదరితో పాటు ఐశ్వర్య రాజేష్‌ల ఫస్ట్ లుక్‌లను పంచుకుంది. ఇక ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ వచ్చే వారం నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తుంది. ఈ మూవీలో ఐశ్వర్య రాజేష్ వెంకటేశ్ భార్యగా నటించనున్నట్లు తెలుస్తుంది.




## ఇండియన్-2 విడుదల కోసం ఆసక్తి

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీతో పాటు గ్లోబల్ ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ఇండియన్ 2 కమల్‌హాసన్-శంకర్ కాంబోలో భారతీయుడుకు సీక్వెల్‌గా వస్తోంది. జులై 12న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా మారిపోయింది కమల్ హాసన్ టీం. ఇటీవలే రిలీజ్ చేసిన ట్రైలర్ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. రిలీజ్‌కు ముందే మరో క్రేజీ వార్త నెట్టింట సందడి చేస్తోంది. ఇండియన్ 2 ఐమ్యాక్స్ వెర్షన్‌లో కూడా సందడి చేయనుంది. తాజా సమాచారం ప్రకారం సింగపూర్‌లో ఈ వెర్షన్ అందుబాటులో ఉండనుంది. కమల్ హాసన్ అభిమానులకు ఇక విజువల్ ట్రీట్ పక్కా అని ఈ వార్త చెప్పకనే చెబుతోంది. కమల్ హాసన్‌కు ప్రపంచవ్యాప్తంగా ఏ రేంజ్‌లో ఫాలోయింగ్ ఉందో ఈ అప్‌డేట్ మరోసారి చెప్పకనే చెబుతోంది. మరి ఇండియాలో కూడా ఐమాక్స్ వెర్షన్ రిలీజ్ చేస్తారా.. అనేది తెలియాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే ఇండియన్ 2 నుంచి లాంఛ్ చేసిన గ్లింప్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కుతోన్న ఈ మూవీలో ఎస్‌జే సూర్య, బాబీ సింహా, సిద్దార్థ్, సముద్రఖని, లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం, మధుబాల, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని లైకా ప్రొడక్షన్స్ -రెడ్ జియాంట్ మూవీస్‌పై ఉదయనిధి స్టాలిన్-సుభాస్కరన్ తెరకెక్కిస్తున్నారు.



## వెట్రిమారన్ సినిమాలో రుహానీ శర్మ

రీసెంట్ గా స్టార్ అనే తమిళ సినిమాతో హిట్ కొట్టిన కెవిన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'మాస్క్' . దిగ్గజ దర్శకుడు వెట్రిమారన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఆండ్రియా నెగెటివ్ రోల్‌లో కీలక పాత్ర పోషిస్తుండగా. హీరోయిన్‌గా రుహానీ శర్మ ను ఎంపిక చేశారు. ఈ చిత్రం ద్వారా విక్రమన్ అశోక్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ప్రస్తుతం తెలుగు, హిందీ చిత్రాల్లో బిజీగా ఉన్న రుహానీ శర్మ ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో ఓ పోస్టు చేసింది. నేను తమిళ పరిశ్రమలో అడుగు పెట్టడానికి ఇలాంటి మంచి చిత్రంలో అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొంది. తొలి చిత్రమే వెట్రీమారన్ వంటి దర్శకుడి చిత్రంలో చేయడం కలలా ఉందని తెలిపింది. ఈ సందర్భంగా షూటింగ్ స్పాట్ ఫొటోలను షేర్ చేసింది. రుహానీ శర్మ .. తెలుగునాట ఇప్పుడు ఎక్కువగా చేస్తున్న నటి ఈ ముద్దుగుమ్మనే. సుశాంత్ హీరోగా వచ్చిన చిలసౌ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ హిమాచల్ సుందరి ఆ తర్వాత హిట్ , నూటొక్క జిల్లాల అందగాడు, హర్, డర్టీ హరి వంటి చిత్రాలతో పాటు సంక్రాంతికి విడుదలైన సైంథవ్, ఆపరేషన్ వాలంటైన్ చిత్రాలలోను నటించింది. గ్లామర్ విషయంలో ఎలాంటి మోహమాటం లేని ఈ అమ్మడు హీరోయిన్ గానే చేస్తా అని మడి కట్టుకోని కూర్చోకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వెళ్తోన్న ఈ చిన్నది ప్రస్తుతం తెలుగులో బిజీ అర్టిస్ట్‌గా మారింది. ఆమె హీరోయిన్‌గా నటించిన శ్రీరంగనీతులు,మరో నాలుగైదు చిత్రాలు, వెబ్ సిరీస్‌లు లైన్‌లో పెట్టింది. ఇక తను చేసే పాత్రల్లో అవసరమైతే అంతకుమించి అనేలా అంగంగా ప్రదర్శనలు, ఇంటిమేట్ సన్నివేశాలలోనూ ఎలాంటి జంకు లేకుండా నటించండం ఈ అమ్మడి ప్రత్యేకత. ఇప్పటికే తన గ్లామర్ షోతో, బోల్డ్ యాక్టింగ్‌తో తనకంటూ సపరేటు అభిమాన వర్గాన్ని సంపాదించుకున్న రుహనీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. నిత్యం తను పాల్గొనే ఫొటో షూట్లతో పాటు, విహారయాత్రల ఫొటోలను, షేర్ చేస్తూ కుర్రకారుకు నిద్రను దూరం చేస్తోంది.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com